AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aashithanews | akshithatelugudaily

శనివారం 14, మార్చి 2026 | సంపుటి : 16 సంచిక : 106 | పేజీలు : 10 | వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్




# నిక్కచ్చిగా నిజాలు..

## మూసీ ప్రక్షాళన మన బాధ్యత

- 20 టీఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం
- అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది
- ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం
- వరదలు వస్తే నిరాశ్రయులుగా ప్రజలు
- నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేథో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం.


ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక

మిగతా 2లో..

## మూసీ ప్రక్షాళన వ్యతిరేకించలే

- మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



2లో



## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ
- కామాఖ్య చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

గువాహటి, మార్చి13 : అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝార్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 2లో..

## రూ.84.15 కోట్ల భారీ జీఎస్టీ కుంభకోణం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ భారీ జీఎస్టీ కుంభకోణాన్ని బయటపెట్టింది. సుమారు రూ. 84.15 కోట్ల విలువైన ఐటీసీ మోసం జరిగినట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు, ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్‌ను అధికారులు అరెస్టు చేశారు. నిందితుడు నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు గుర్తించారు. సందీప్‌కు సంబంధమున్న ఇతర సంస్థల్లోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. ఈక్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను అధికారులు రద్దు చేశారు. సందీప్‌ను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.






## సందేహాలొద్దు.. సరిపడ స్టాక్

- గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దు
- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లాల్లో సమన్వయ కమిటీలతో తక్షణం
- కలెక్టర్లు,ఎస్పిలు,పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: అమెరికా-ఇరాన్‌కు జరుగుతున్న యుద్ధం నేప థ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగు తున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.


రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగ దారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు, పోలీస్ కమిషనర్లతో

మిగతా 2లో..



## సరికొత్త డిజైన్లు సరసమైన ధరలు

10లో



## మహిళలకు నెలసరి సెలవులతో సమస్య

- ఎవ్వరూ ఉద్యోగాలివ్వరేమో
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అనుమానం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి: మహిళలకు తప్పనిసరిగా నెలసరి సెలవులు ఇస్తే, దాని వల్ల మహిళలకే సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ బహిష్టు సమయంలో మహిళలకు లీవులు తప్పని సరిగా ఇవ్వాలన్న చట్టాన్ని

మిగతా 2లో..

## ఆర్టీసీలో సమ్మె సైరన్

- డిమాండ్లతో కూడిన నోటీస్ ఇచ్చిన జెఎసి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని..

మిగతా 2లో..



## పది పరీక్షలు షురూ..!

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు

మిగతా 2లో..

## 16 నుంచి బడ్జెట్ సమావేశాలు

- ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు






హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: ఈనెల 16వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సిఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు.

మిగతా 2లో..

## ఇంధన సంక్షోభానికి తెర

- రష్యా నుంచి చమురు కొనుగోళ్లు
- భారత్‌కు అనుమతించిన అమెరికా వాణిజ్య శాఖ

వాషింగ్టన్, మార్చి 13: ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికాల ఉద్రిక్తతల నేపథ్యంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. రష్యా చమురు కొనుగోలుకు స్వల్పకాలికంగా అనుమతినిస్తూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్రంలో నిలిచిపోయిన చమురును కొనుగోలు చేసేందుకు ఏప్రిల్ 11 వరకు అవకాశం కల్పించింది. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్న తరుణంలో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకు రావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'ప్రపంచ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని పెంపొందించడం, ధరలను అదుపులో ఉంచేందుకే ట్రంప్ ఈ నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతానికి సముద్రంలో




మిగతా 2లో..

## అసోంలో రూ.4,500 కోట్ల
# విలువైన ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య–చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి–న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ–ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

(మొదటి పేజీ తరువాయి)

తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# 16 నుంచి బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమవుతాయన్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణపై గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంధన సంక్షోభానికి తెర

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిపోయిన చమురు రవాణాకు మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయి' అని బెసెంట్ స్పష్టం చేశారు. రష్యాపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ అమెరికా తాత్కాలిక సడలింపులతో పుతిన్ ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని బెసెంట్ అన్నారు. రష్యాకు వచ్చే ఆదాయంలో అధిక భాగం చమురు వెలికితీసే సమయంలోనే పన్నుల రూపంలో అందుతుందని, ఇప్పుడు రవాణాలో ఉన్న చమురు అమ్మకం వల్ల వారికి అదనపు ప్రయోజనమేవి ఉండదని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల స్వల్పకాలికంగా ధరలు పెరిగినా.. దీర్ఘకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతో మేలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే.. తాజా సడలింపులతో మార్చి 12 నాటికి నౌకల్లో లోడ్ అయిన రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను ఏప్రిల్ 11 వరకు విక్రయించుకోవచ్చు. గతంలో అమెరికా ఆంక్షలు విధించిన రష్యన్ సంస్థల నుంచి ఉత్పత్తి చమురును కూడా ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చు. ఇకపోతే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో భారత్‌కు ఇరాన్ ఉపశమనం కలిగించింది. భారతీయ ట్యాంకర్లను హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లేందుకు అనుమతించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య జరిగిన చర్చల అనంతరం.. భారత జెండాలు కలిగిన నౌకలకు టెహ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పలు విడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామంతో అమెరికా, ఇజ్రాయెల్, ఐరోపా దేశాలకు చెందిన నౌకలు ఆంక్షలు ఎదుర్కొంటున్నప్పటికీ.. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ ట్యాంకర్లు వ్యూహాత్మకంగా హోర్ముజ్ జలసంధిని దాటినట్టు పేర్కొన్నాయి.

అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకు సంబంధంలేని నౌకలకు మాత్రం ఆంక్షల నుంచి సడలింపునిచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన తర్వాత తొలిసారిగా భారతీయ నౌకలు జలమార్గం గుండా సురక్షితంగా ప్రయాణించడం విశేషం.

# మహిళలకు నెలసరి సెలవులతో సమస్య

(మొదటి పేజీ తరువాయి)


అమలు చేస్తే దాని వల్ల ఎవరు కూడా మహిళలను ఉద్యోగంలోకి తీసుకోరేమో అని సీజేఐ పేర్కొన్నారు. అలాంటి చట్టాలు తయారు చేయడం వల్ల పనిచేస్తున్న మహిళల్లో మానసికమైన భయాందోళనలు కలిగే అవకాశాలు ఉన్నట్లు కోర్టు తెలిపింది. పురుషుల కన్నా తాము తక్కువ అన్న భావన వారిలో కలుగుతుందని సీజే తెలిపారు. మహిళలకు నెలసరి సమయంలో కచ్చితంగా లీవులు ఇవ్వాలన్న చట్టాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలని న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి తన పిటీషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసం.. అలాంటి చట్టాలతో మహిళలకే సమస్య వస్తుందని పేర్కొన్నది.

రుతు క్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, భిన్నమైన రీతిలో ఆ అంశాలపై సెన్సిటైజ్ చేయాలని, కానీ నెలసరి లీవులను తప్పనిసరి చేస్తూ చట్టాలను రూపొందిస్తే, అప్పుడు మహిళలను ఎవరూ ఉద్యోగంలో నియమించుకోలేరని సీజేఐ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం పిటీషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే వ్యక్తుల మైండ్‌సెట్ తెలియదని, ఇలాంటి చట్టాలు చేస్తే, వాళ్లు మహిళలను రిక్రూట్ చేసుకోరని సీజే తన తీర్పులో అన్నారు. విద్యార్థినులైనా వర్కింగ్ ప్రొఫెషనల్స్ అయినా.. నెలసరి సమయంలో మహిళలకు లీవులు ఇవ్వాలని పిటీషనర్ కోరారు. అయితే ఇలాంటి అభ్యర్థనల వల్ల భయాందోళనలు పెరుగుతాయని చీఫ్ జస్టిస్ అన్నారు. మహిళలను బలహీనులుగా చూస్తారని, నెలసరి వల్ల వారికి ఏదో చెడు జరుగుతుందని భావిస్తారన్నారు. సీనియర్ అడ్వకేట్ ఎంఆర్ షాంషాద్ మాట్లాడుతూ.. 2013లో కేరళ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గుర్తు చేశారు. అన్ని వర్సిటీలకు చెందిన మహిళా విద్యార్థినులకు నెలసరి లీవులు మంజూరీ చేసిందని, సీఎం పినరయి విజయన్ సర్కారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు.ప్రైవేటు కంపెనీలు కూడా ఇలాంటి సడలింపులు ఇచ్చినట్లు అడ్వకేట్ షంషాద్ తెలిపారు. అయితే ఈ అంశంపై చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. అవన్నీ ఆ క్షణం తీసుకున్న నిర్ణయాలని, ఒకవేళ తప్పనిసరి చేస్తూ చట్టాన్ని రూపొందిస్తే, అప్పుడు మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని అన్నారు. న్యాయవ్యవస్థలో కానీ, గవర్నమెంట్ ఉద్యోగాల్లో కానీ వాళ్లను తీసుకోరన్నారు. వాళ్ల కెరీర్ ముగుస్తుందని, ఇంటి వద్దే కూర్చోవాలని అంటారన్నారు.

# జెఇఇ దరఖాస్తుదారులకు ఛాన్స్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

జేఈఈ మెయిన్ సెషన్–2 పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలనే వారికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుభవార్త చెప్పింది. దరఖాస్తు చేసుకొనేందుకు మరో చాన్స్ ఇచ్చినట్టు పేర్కొన్నది. విద్యార్థుల నుంచి పెద్దఎత్తున వినతులు వచ్చిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విండోను అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించింది. గురువారం నుంచి శుక్రవారం రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఇప్పటికే సమర్పించిన దరఖాస్తుల్లో మార్పు చేసుకొనే అవకాశం లేదని స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 9 వరకు జరుగనున్నాయి.




# పది పరీక్షలు షురూ..!

(మొదటి పేజీ తరువాయి)

విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి.

పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి.

పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

# సందేహాలొద్దు..సరిపడ స్టాక్

(మొదటి పేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.

ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.

తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్పిలు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.

అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిక్కచ్చిగా నిజాలు..

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు. విలువైన సలహాలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ అభివృద్ధి జరగొద్దా? అని ఆయా పార్టీల నేతలకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా చురకలంటించారు. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టుల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. పాలసీలు, వర్కింగ్ స్టైల్ మార్చుకున్నామని చెప్పారు.

కొద్దిమంది ముఖ్యమంత్రులే ప్రజలకు గుర్తున్నారని పేర్కొన్నారు. వారు వేసిన పునాదులే అలా గుర్తుంచుకునేలా చేశాయని చెప్పారు. ఎంతసేపు రంగారెడ్డి జిల్లా గురించే ఆలోచిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లా గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు. మేం తెచ్చే ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. బుల్‌డోజర్లతో కూల్చేస్తున్నారని అంటున్నారని చెప్పారు. అవి చదువుకున్నవాళ్లు మాట్లాడే మాటలా అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టును అడ్డుకునే వాళ్లు మూడు నెలలు అక్కడ నివసిస్తారా? అంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.

కన్యాకుమారి లాగా బాపూఘాట్ కూడా రెండు నదుల సంగమం అని ఎంతమందికి తెలుసునని ప్రశ్నించారు. గోదావరి జలాల్లో 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టినట్లు తెలిపారు. గాంధీ విగ్రహానికి సుమారుగా రూ.75 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు అంబేద్కర్ విగ్రహానికి కోట్లు ఖర్చు చేస్తే తాము వ్యతిరేకించలేదని సీఎం రేవంత్ చెప్పారు.

# మూసీ ప్రక్షాళన వ్యతిరేకించలే

- మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన ఖఎష్ట్రఅజతీబఎఎఅ అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు.



విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. యుద్ధ పరిస్థితుల వల్ల రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని.. కానీ ఇంధన కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా భారత ప్రజలు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగిన వారని చెప్పారు. అలాంటి సమయంలో నాయకులు.. ప్రజల్లో ధైర్యం నింపాల్సిందే తప్ప, భయాందోళనలు కలిగించడం పెద్ద తప్పు అని పేర్కొన్నారు. దేశంలో గృహ వినియోగ ఎల్‌పీజీ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని ప్రధాని ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందన్నారు. అందువల్ల వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాంచందర్ రావు తెలిపారు.

# గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

## - మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:



ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు.

బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రిడ్జెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు.

భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు.



ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ–స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళ్తుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ సమావేశంలో జర్మన్ ప్రతినిధి బృందం సభ్యులు డా. స్టెఫాన్ ట్రేగర్, డా. క్రిస్టియన్ అల్టెన్ హోఫెన్, ఫ్రాంక్ బీర్ హోస్ట్, అలెగ్జాండర్ వాన్ క్రామ్, మాల్టె హెూహ్ ఫీల్డ్, ఫిలిప్ మేయర్ హోఫర్, మ్యాక్స్ మిల్లన్ వ్యాన్ లెయర్ తదిరులు పాల్గొన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి కూడా హాజరయ్యారు.

# పరీక్షలకు పటిష్ట బందోబస్తు

**పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు**

**- సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత**



**వరంగల్, అక్షిత బ్యూరో:** పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సెంట్రల్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి , ఎన్,ఎస్,ఎస్.(144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 64,వరంగల్ 47, జనగామ 39) రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు.

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు.

ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** వెల్దండ మండలం తునికిబండ తాండ గ్రామానికి చెందిన వడ్త్యావత్ లాలు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన విషాద ఘటన అందరినీ కలచివేసింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన రూ. 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, పిల్లల చదువుల విషయంలో ఎలాంటి అవసరం వచ్చినా తాను



సహాయం చేస్తానని గోలి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ మెంబెర్ శారదా నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్, ఇస్లావత్ బాలునాయక్,బాలు,రమేష్,రాజు ,తుకారాం,ప్రవీణ్, వెంకటేష్, వికీ తదితరులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్స్ అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**

ఈ రోజు 99 రోజుల కార్యక్రమం – ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా సందర్భంగా 22వ డివిజన్, 44వ డివిజన్ మరియు 45వ డివిజన్‌లలో సీసీ రోడ్లు మరియు అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత



శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డి ఈ సందర్భంగా 22,44 మరియు 45 డివిజన్‌లలో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీలు పార్కుల సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని, సంబంధిత అధికారులతో త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ మర్రి జ్యోతి రాఘవ రెడ్డి, 44 డివిజన్ సల్మాన్ షరీఫ్, 48వ డివిజన్ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి 23వ డివిజన్ రమేష్ రెడ్డి, వర్ధ రవి,సందీప్, వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియు డివిజన్స్ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి శ్రమ యోగి మందాన్ యోజన పథకంపై అవగాహన

**కల్వకుర్తి కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారి బి.మహేందర్ రావు**

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:**

అసంఘటిత రంగంలో పనిచేసే వారికి సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ యోజన పథకాన్ని కేంద్ర అందుబాటులోకి తెచ్చింది అని కల్వకుర్తి కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారి బి,మహేందర్ రావు తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి లో భవన కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలపై సహాయ కార్మిక అధికారి అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రమ యోగి మందాన్ యోజన ద్వారా భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, హమాలీలు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారు ప్రమాదాల బారిన పడినప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా ఉండటానికి ఈ భీమా పథకాలు రక్షణ కవచంలా పనిచేస్తాయన్నారు.

18 నుంచి 40 ఏళ్ల వారు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఈ పథకంలో నమోదు చేసుకోవాలన్నారు. 50:50 నిష్పత్తిలో చందాదారుడు ఎంత జమచేస్తే అంతే సమానంగా కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది అని, ప్రతి చందాదారుడు ఈ పథకం కింద 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.3000 పెన్షన్ పొందుతారని తెలిపారు. 60 ఏళ్ల కంటే ముందే మరణిస్తే వారి భార్య లేదా భర్త ఈ పథకాన్ని కొనసాగించ వచ్చని పేర్కొ న్నారు. ఈ శ్రమ్ కార్డు ఖచ్చితంగా ఉండాలన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఎస్ఐసీ లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా ఆన్లైన్ లో అప్లై చేసు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి, కార్మికులు, హమాలీలు, మార్కెట్ చాట కూలీలు పాల్గొన్నారు.

### ప్రతి వస్తువు కొనేటప్పుడు

# రశీదు తప్పనిసరి




**చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మీపతి గౌడ్**

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం నారాయణ పేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేరపళ్ల గ్రామంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వాలు వినియోగదారుల ఫోరమ్‌లను ఏర్పాటు చేశాయని చెప్పారు. ప్రతి వస్తువు కొనేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా వస్తువు కొన్నట్లు నిర్ధారించే రశీదును తీసుకోవాలని, అప్పుడు వినియోగదారుడు మోసపోయిన సందర్భంలో వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు.

ఈ చట్టం ద్వారా సురక్షితమైన ఉత్పత్తులు మరియు సేవలను అందించడం, సరైన సమాచారాన్ని పొందడం, ఫిర్యాదు చేసే హక్కులు వినియోగదారులకు ఉన్నాయని వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేదలకు మరియు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలిపారు.



ముఖ్యంగా రైతులు నకిలీ విత్తనాలతో మోసపోతున్నారని పేర్కొన్నారు. రైతులు విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసినప్పుడు వాటి బిల్లులను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఒకవేళ విత్తనాలు మొలకెత్తకపోయినా లేదా మందులు సరిగా పని చేయకపోయినా వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని చెప్పారు. అధికారులు విచారణ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేసి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా రసాయనిక ఎరువులు అమ్ముతున్నట్లయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. రైతుల సేవ మరియు సమాచార నిమిత్తం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను అప్పక్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి. బాలరాజు, స్థానిక సర్పంచు ఎం. ఆంజనేయులు, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి నరహరి, పౌర సరఫరాల అనధికారులు బొడ్డు బాలరాజు,పారా లీగల్ వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ విభాగం నూతన చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్ర అనుదీప్ కుమార్

- **శాలువాలతో ఘనంగా సన్మానించిన సూర్యాపేట టీపీసీసీ సాంస్కృతిక సేనలు**
- **దళిత సమాజ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది**
- **నామినేటెడ్ కార్పొరేషన్ పదవులు మాదిగలకు ప్రాధాన్యం కల్పించాలి**
- **టిపిసిసి సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్**

**నాగారం, అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం నూతన చైర్మన్‌గా మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గాంధీభవన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ గాంధీభవన్ లో ఎస్సీ విభాగం నూతన చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా ఎర్ర అనుదీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత సమాజం అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా దళిత వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం సమాజ అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త దిశను చూపుతున్నాయని అన్నారు. దళితుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి మరియు వారి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రకటిస్తున్న నామినేటెడ్ పదవులు, కార్పొరేషన్ పదవులు మాత్రమే కాకుండా స్థానిక సంస్థలలోని జడ్పీటిసి, ఎంపీటీసీ, జడ్పీ చైర్మన్ వంటి కీలక పదవుల్లో కూడా మాదిగ సమాజానికి తగిన ప్రాధాన్యం కల్పించాలని ఎర్ర అనుదీప్ కుమార్ నూతన చైర్మన్ ను సవినయంగా కోరారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు రాజకీయ అవకాశాలు పెరిగినప్పుడే వారి అభ్యున్నతి సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దళిత సమాజం ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన చైర్మన్ నాయకత్వంలో రాష్ట్రంలో దళితుల హక్కుల సాధనకు మరింత బలమైన ఉద్యమం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దళిత సమాజానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సేన మహిళా విభాగం అధ్యక్షురాలు ఎర్ర రాధిక, తుంగతుర్తి నియోజకవర్గం సాంస్కృతిక సేన అధ్యక్షులు వంగూరి నరేష్, తిరుమలగిరి మండల సాంస్కృతిక సేన అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్, మోత్కూరు మండల సాంస్కృతిక సేన అధ్యక్షులు భిక్షం, తుంగతుర్తి నియోజకవర్గ సాంస్కృతిక సేన ప్రధాన కార్యదర్శి తడకమళ్ళ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్, అక్షిత బ్యూరో:** శుక్రవారము వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం/ఎస్ గుల్షన్ బ్రదర్స్ మరియు ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు మరియు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు.

రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన



ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు.

అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్లను కూడా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు మరియు పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్ , ఎం ఎ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

**మత్తుతో జీవితాలు చిత్తు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.**

**మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత**

**దేవరకద్ర, అక్షితన్యూస్:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన 2K రన్‌లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వ్యతిరేకంగా నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చేలా రూపొందించబడిందన్నారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ 5 దశల్లో 5 ప్రత్యేక కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాలను..ప్రజా ప్రతినిధులు, అధికారులు, అందరం అంకిత భావంతో పని చేసి విజయవంతం చేద్దామని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేద్దామని




అన్నారు.

ప్రజాపాలన–పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం మరియు ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ ఢ అలైవ్ (రోడ్డు భద్రత), సంక్షేమం, పిల్లల రక్షణ మరియు డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం మరియు వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం చేసే ఈ ప్రణాళికలో అందరం



భాగ్యస్వాములై విజయవంతం చేద్దామని అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు, డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. చదువుకునే వయసులో యువత, చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో, మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు.

డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ" కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ విభాగం కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. "డ్రగ్స్ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని తెలిపారు. మాదకద్రవ్యాల వినయోగం సమాజాన్ని మానసికంగా, ఆర్థికంగా నాశనం చేస్తుందని, మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం అందరూ కృషి చేద్దామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనం నిర్మాణం కు భూమి పూజ

**గ్రామ సర్పంచ్ అత్తినారపు శివకుమార్**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:**

లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మహిళా సమైక్య భవనం నిర్మాణముకు శుక్రవారం గ్రామ సర్పంచ్ అత్తినారపు శివకుమార్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని. మహిళలందరూ గ్రామంలో సమావేశం నిర్వహించుకునేందుకు భవన నిర్మాణం కు 10 లక్షలు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేసిందని



. అట్టి భవనం నిర్మించుకున్న తర్వాత గ్రామంలో ఉన్న మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించు కునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుద్దటి కృష్ణయ్య. వార్డు సభ్యులు ఈశ్వరమ్మ .లక్ష్మి. కాశీం .సుధీర్ గౌడ్. గ్రామ సంఘం అధ్యక్షురాలు మల్లమ్మ. సభ్యులు భారతమ్మ. కవిత. వెలుగు సిసి రూప్ సింగ్. వివో ఏ వెంకటేష్. గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్. కాంట్రాక్టర్ జయంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY






## 36వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కమ్మరి సునీతరాము

**గద్వాల,అక్షిత న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని 36వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కమ్మరి సునీతరాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన వార్డ్ మన అందరి భాద్యత వార్డును ఎప్పటికప్పుడు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైనేజీ క్లీనింగ్ చెత్త చెదారాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతిరోజు మున్సిపల్ సిబ్బంది వారు వచ్చి మీ చెత్తను తీసుకెళ్తారని మీరు ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల అంటువ్యాధులు దోమల బెడద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అదేవిదంగా వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలర్ కమ్మరి సునీతరాము దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించే విధంగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని వార్డ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రాఘువేంద్ర జావాన్ నర్సింహా మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని జెపి నగర్ గురుకుల విద్యాలయం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సభ్యులు శారద ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం ఆహార తయారీకి ఉపయోగిస్తున్న సరుకులను మరియు వంటగదిని





పరిశీలించారు. అనంతరం విద్యార్థితో మాట్లాడి ఆహార నాణ్యత గురించి ఆరా తీశారు. ఆరోగ్యం కొరకు తీసుకుంటున్న చర్యలు వైద్య పరీక్షల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. కౌమారదశలో సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని తప్పకుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అదేవిధంగా నీటి సౌకర్యం మరుగుదొడ్ల వంటగది శుభ్రంగా లేవని అసహనం వ్యక్తం చేశారు.

## గ్రామంలో పిల్లల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీ సమావేశం**

**దత్తారం గ్రామ సర్పంచ్ మస్తాన్**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని దత్తారం గ్రామంలో శుక్రవారం కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మస్తాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీ సమావేశం





గ్రామములో పిల్లల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని సూచించారు. బాల కార్మికులు లేని, బాల్య వివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని గ్రామముగా మారుద్దాం.అంటు అంధరు తిర్మనించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ రెడ్డి. ఉప సర్పంచ్ వెంకటయ్య. పాఠశాల ఉపాధ్యాయులు నరేష్. మహిళా సంఘం నాయకురాలు సుజాత. అంగన్వాడీ టీచర్ కలమ్మ.కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్. నిరంజన్. బంగారయ్య. పర్వతాలు. సత్యనారాయణ తదితరులున్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**


**వికారాబాద్ , అక్షిత బ్యూరో:** శుక్రవారం స్థానిక పట్టణంలో గల చౌక ధరల పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర, తదితర అవసరమైన సరుకుల నిల్వలను పరిశీలించారు. అలాగే సరుకులు లబ్ధిదారులకు సమయానికి అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.



వేఇంగ్ మిషన్‌లో కొలతలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణి జరిగింది, ఇంకా ఎంత మిగిలి ఉంది అని పూర్తి వివరాలు డీలర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. సరుకుల బరువు, విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ,డి.ఎం.సి.ఎస్ మురళి కృష్ణ, డి.ఎస్.ఓ. సుదర్శన్,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాయిపల్లి గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం

**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం లో ప్రాథమికోనంత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్గా లావణ్య డీఈవోగా శృతి కీర్తన,ఎంఈఓగా లక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా అక్షర వీరితో పాటు 50 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు.



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవిందు, అనిల్, భగవంతు, మహేష్, అభి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చమురుకు సంకెళ్లు.. చల్లారని కుంపటి

ఆరని రావణ కాష్టాన్ని తలపిస్తుంది. పక్షం రోజులకు చేరువగా యుద్ధం చేరినప్పటికి ముగింపు ఇప్పట్లో లేనట్టుంది. అమెరికా ఇజ్రాయెల్ ఇరాన్‌తో యుద్ధం భీకర పోరును తలపిస్తుంది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీతో పాటు అతని కుటుంబ సభ్యులతో సహా చనిపోయినప్పటికి, కొత్త అధ్యక్షుడు కొలువు దీరాడు. షరతులు అంగీకరిస్తేనే యుద్ధం ముగించనున్నట్లు ప్రకటించడంతో యుద్ధం ఇప్పట్లో చల్లారేలా లేదు. హర్మూజ్ జలసంధి నుంచి గల్ఫ్ దేశాలతో పాటు భారత్ తదితర దేశాలకు చమురు సరఫరా అయ్యే చోటు నుంచి శత్రు దేశాల నౌకలకు ఇరాన్ చెక్ పెట్టింది. ఇదిలా ఉంటే..భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదే మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదిగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలిగాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్న పిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి





నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియదానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందే లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హార్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడు తున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు.

ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుం దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో ఆ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

## హోటళ్లలో రాయితీ గ్యాస్ సిలిండర్ల దందా

**అధికారుల నిర్లక్ష్యంతో బ్లాక్ మార్కెట్**

**పెరుగుదలపై ప్రజల ఆందోళన**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గృహ వినియోగదారుల కోసం ప్రభుత్వం రాయితీతో సరఫరా చేసే వంట గ్యాస్ సిలిండర్లను హోటళ్లలో కమర్షియల్ అవసరాలకు వాడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కమర్షియల్ సిలిండర్ల స్థానంలో గృహ సబ్సిడీ సిలిండర్లను బహిరంగంగా ఉపయోగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహ వినియోగానికి మాత్రమే ఇచ్చే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వాడడం నిషేధం. అయినప్పటికీ పట్టణంలోని కొన్ని హోటళ్లలో ఇవే సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై సివిల్ సప్లై శాఖ మరియు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక మరోవైపు గ్యాస్ ఏజెన్సీల వద్ద సాధారణ వినియోగదారులు బుకింగ్ చేసిన తర్వాత కూడా రెండు నుండి నాలుగు రోజుల వరకు సిలిండర్ కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఓటిపి ద్వారా బుకింగ్ చేసినా వెంటనే సరఫరా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రస్తుతం అంతర్జాతీయంగా ఇంధన రంగంలో ఏర్పడుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్ – అమెరికా – ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతల ప్రభావం గ్యాస్ ధరలపై పడే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో గ్యాస్ సరఫరా వ్యవస్థపై అధికారులు కఠిన పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

అయితే కొన్ని గ్యాస్ ఏజెన్సీలు మరియు మధ్యవర్తులు కుమ్మక్కై రాయితీ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు



మళ్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే కాకుండా సాధారణ వినియోగదారులు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్మల్ మరియు భైంసా పట్టణంలోని హోటళ్లలో జరుగుతున్న గ్యాస్ వినియోగంపై సివిల్ సప్లై మరియు రెవెన్యూ అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## భైంసా వీధుల్లో సంచరిస్తున్న పశువులు... ప్రమాదాలకు ఆహ్వానం?

**రాత్రివేళల్లో వాహనదారుల్లో భయం**

**- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన**

**నిర్మల్, అక్షిత బ్యూరో:**

నిర్మల్ జిల్లా భైంసా మున్సిపల్ పరిధిలో వీధుల్లో సంచరిస్తున్న పశువులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద రాత్రి సమయంలో గోవులు గుంపులుగా తిరుగుతూ ఉండటంతో వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో బైక్‌లపై ప్రయాణించే యువకులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నిర్మల్ పట్టణ కేంద్రంలో ఇద్దరు యువకులు రాత్రి సమయంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ప్రమాదానికి గురైన ఘటన స్థానికులను కలవరపరిచింది.

అంతకుముందు కూడా పట్టణంలో ఇంజినీరింగ్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు డివైడర్‌ను ఢీకొని ప్రమాదానికి గురైన సంఘటన ప్రజలకు గుర్తుండగానే ఉంది. ఈ తరహా ఘటనలు జరుగుతున్నప్పటికీ వీధుల్లో సంచరిస్తున్న పశువుల సమస్యపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం రంజాన్ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో రాత్రి వేళల్లో ప్రజల రాకపోకలు పెరుగుతున్నాయి. అయితే వీధుల్లో పశువులు గుంపులుగా తిరుగుతూ ఉండటంతో మోటార్ బైక్‌లపై ప్రయాణించే వారు భయంతో వెళ్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొన్నిచోట్ల పశువులు ప్రధాన రహదారుల మధ్యలోనే కూర్చోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడవుల్లో పశువులకు సరైన మేత అందకపోవడంతో అవి పట్టణంలోకి వచ్చి చెత్త కుప్పల్లో పడేసిన కూరగాయలు, ఆహార అవశేషాలు తింటూ సంచరిస్తున్నాయి.

ముఖ్య కూడళ్ల వద్దే పశువులు కూర్చోవడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భైంసా మున్సిపల్ పరిధిలో సంచరిస్తున్న పశువులను నియంత్రించి, వాటి యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మరియు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని భైంసా పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

భైంసా మున్సిపల్ పరిధిలో పశువుల సమస్యపై సిపిఐఎం ప్రధాన కార్యదర్శి రాజు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.





## రక్తదానం.. ప్రాణదానం

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం**

**రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**అందె బాబయ్య, ఏసిపి లక్ష్మీనారాయణ**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**
రక్తదానము ప్రాణదానంతో సమానమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాని సందర్శించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయాలని మనమందించే రక్తంతో ఎంతోమంది ప్రాణపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వాళ్లమవుతామని, ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ దయాగ్నోస్టిక్ ల్యాబ్ టెక్నీషియన్స్ ని అభినందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, ఎసిపి లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్ నందరం అశోక్, మాజీ కౌన్సిలర్ నందకిషోర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల వెంకటేష్,శివ చారి,దినేశ్ సాగర్,యువసత్తా లక్షణ్ , టి డి ఏ జిల్లా ప్రెసిడెంట్ అరవింద్ చారీ ,షాద్నగర్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజేష్,సెక్రటరీ ఏ.యాదయ్య, శివకుమార్, ప్రధాన కార్యదర్శి మహా బోధి అమర్, టిడిఏ సభ్యులు శ్రీకాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో ఎల్‌పిజి సిలిండర్ల కొరత లేకుండా చర్యలు

**- కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో ఎల్ పి జి సిలిండర్ల కొరత లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల , నీటిపారుదల శాఖా మంత్రి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ లో



నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ పి జి సిలిండర్లు అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని, ఎల్ పి జి సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రబీ సీజన్ లో వరి, మొక్కజొన్న, ఇతర కూరగాయల పంటలు సాగులో ఉన్నాయని, ప్రస్తుతం ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రబీ పంటల ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈ ఈ లు గుణవంత రావు, ప్రభాకర్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, పౌరసరఫలాల శాఖ అధికారి వసంత లక్ష్మి, మార్కెటింగ్, తూనికలు కొలతల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# డ్రై డే ఫ్రై డే అవగాహన

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ డివిజన్ లలో పరిశుభ్రత,,డ్రై డే ఫ్రై డే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 22,44,45, 37,38,41 , 42 డివిజన్ లలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,కమిషనర్ రామానుజుల రెడ్డిలు పర్యటించారు. రోడ్డు వెంబడి ఉన్న పొదలను తొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేశారు డ్రై డే ఫ్రైడేలో భాగంగా నీటిని కుండీల్లో,ఖాళీ పత్రాలలో నిలువ ఉంచుకోవద్దని, అలా ఉంచుకోవడం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించడం జరుగుతుందని, అందువలన నీటిని ఎప్పటి కప్పుడు పారబోసి ఫ్రెష్ వాటర్ని పట్టుకోమని ఇంటింటికి తిరిగి అవగాహన కలిగించడం జరిగింది. తర్వాత పట్టణంలోని మంచినీటి వాటర్ ట్యాంకులను క్లీన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కార్పొరేటర్స్, మున్సిపల్ ఇంజనీర్ మురళి మోహన్ రెడ్డి, వసంత, శానిటరీ ఇన్స్పెక్టర్స్ లక్ష్మణ్ ,శ్రీనివాస్ జి, వజ్ర కుమార్ రెడ్డి, సాయి కృష్ణ,ఆశా వర్కర్స్ , ఆఫీస్ సిబ్బంది, సీనియర్ సిటిజెన్ మరియు ప్రజలు పాల్గొన్నారు

## ఆసిఫాబాద్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలి

**- మున్సిపల్ చైర్మన్ ఆకాశ్**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం 9వ వార్డులో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాశ్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ , కౌన్సిలర్ లతో కలిసి పాల్గొని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడమే కాకుండా, స్థానిక ప్రజలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి , ప్రజా ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. కేవలం అధికారుల వల్ల మాత్రమే మార్పు రాదని,




ప్రజలు కూడా తమ బాధ్యతగా తడి, పొడి చెత్తను వేరు చేయడం నేర్చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోనే హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అనుసరిస్తే చెత్త సమస్యను సమర్ధ వంతంగా పరిష్కరించవచ్చని ఆయన సూచించారు. కుండీలు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. ప్లాస్టిక్ రహిత ఆసిఫా బాద్ లక్ష్యంలో భాగంగా వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తక్షణమే మానుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించి వీధులను శుభ్రపరిచారు. దోమల నివారణకు మందు స్ప్రే చేయించడంతో పాటు, మంచినీటి ట్యాంకర్లను శుభ్రం చేసి ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, సాలం బిన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజనంద్, టి.ఎం.సి, ఆర్.పి. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనుల పూర్తికి ఎమ్మెల్యే హామీ

**ఆందోళన విరమించిన గ్రామస్థులు**

**జగిత్యాల, అక్షిత బ్యూరో:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కొనాపూర్ బ్రిడ్జ్ వద్ద పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు బ్రిడ్జి వద్ద ఆందోళన చేపట్టగా వివిధ కార్యక్రమాల నిమిత్తం అటుగా వెళ్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అక్కడ ఆగి ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడి బ్రిడ్జి దగ్గర అప్రోచ్ రోడ్డు త్వరిత గతిన పూర్తి కి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు, సంబంధిత ఈఈ తో, కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.రాయికల్



మండల రామాజీ పెట్,మహిత పూర్ బ్రిడ్జి వద్ద కూడా సమస్య ఉందని పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు ,రవాణా దారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇవ్వగా గ్రామస్తులు, నాయకులు ఆందోళన విరమించారు.


## లిమెట్‌పల్లిలో జ్యూవెల్లరీ షాప్‌లో చోరీ

**జగిత్యాల, అక్షిత బ్యూరో:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి అంగడి బజార్ రోడ్ లోని రవి కుమార్ జ్యూవెల్లర్స్‌లో గురువారం రాత్రి షట్టర్ పైకి లేపి లోనికి చొరబడ్డ దొంగలు 30 గ్రాముల బంగారాన్ని దొంగిలించారు.లాకర్ ఓపెన్ కాకపోవడంతో పెద్దమొత్తంలో నష్టం తప్పింది బయట వున్న సుమారు 30 గ్రాముల బంగారం అపహరించి దొంగలు తీసుకెళ్లారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చిన్నారులకు ఆశీర్వాదం అందించిన దైద రవీందర్

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**

మండలంలోని దుబ్బక గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకుడు గట్టు నరేందర్ సోదరుడు గట్టు రవి కుమార్తె, కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులను అభినందించి చిన్నారులు ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండాల సతీష్ గౌడ్, ఉప సర్పంచ్ రమేష్ గౌడ్, స్వామి మహేష్, రమేష్, గట్టు శ్రీను, వెంకటేష్, రామ్, రామ్ ముత్యగిరి తదితరులు పాల్గొన్నారు



# తప్పుడు రిపోర్టులు ఇవ్వొద్దు

- బాధ్యతయుతంగా పేదలకు అండగా ఉండాలి
- వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హితవు..
- ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా రక్తదాన శిబిరం
- బుగ్గారెడ్డి ఆసుపత్రి, తెలంగాణ ల్యాబ్, డయాగ్నస్టిక్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో రక్తదానం
- హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, కృష్ణారెడ్డి, యువసత్తా లక్ష్మణ్, కౌన్సిలర్ మురళీ మోహన్, డాక్టర్ అనురాగ్ రెడ్డి



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

రోగనిర్ధారణకు వచ్చే పేద రోగులకు.. తప్పుడు రిపోర్టులు ఇవ్వకండి.. సమాజం కోసం బాధ్యత యుతంగా పనిచేయండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వైద్యులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు సూచించారు. షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో బుగ్గారెడ్డి ఆసుపత్రి, తెలంగాణ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ల (టిడిఏ) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల నిర్వాహకులు, వైద్యులు తమ ఆశలు తగ్గించుకొని సామాన్యులకు వీలైనంత తక్కువ ధరకు వైద్యం అందించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్లు పొరపాట్లు జరగకుండా చూసుకుని ముందుకు సాగాలనీ సూచించారు. వైద్యులను రోగులు రెండో దైవంగా భావిస్తారని, అలాంటి రోగుల విషయంలో డబ్బులకు కక్కుర్తి పడకుండా కొన్నిసార్లు సేవ భావంతో పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. ఇంత కష్టపడి చదివిన వైద్యులు సమాజానికి ఉపయోగపడాలని ఆయన సూచించారు. డాక్టర్ అనురాగరెడ్డి తాత బుగ్గారెడ్డి ఈ రోజున లేకపోయినా ఆయన పేరుమీద ఇక్కడ ఓ ఆసుపత్రి ఉందని గుర్తు చేశారు. ఆసుపత్రి సమాజానికి ఉపయోగపడేలా, తాతకు పేరు తెచ్చేలా ఉండాలని అన్నారు. అదేవిధంగా ల్యాబ్ టెక్నిక్ అసోసియేషన్ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అనవసరమైన టెస్టులతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చని, కానీ రాష్ట్రపతిగా ఉండి కూడా రూపాయి సంపాదించుకొని అబ్దుల్ కలాంకు, అడ్డగోలుగా దేశాన్ని కొల్లగొడుతున్న ఆదాని ,అంబానీలకు తేడా ఉంటుందని గుర్తు చేశారు. అబ్దుల్ కలాం, గాంధీ, నెహ్రూ లాంటి మహనీయులను మనం ఎందుకు గౌరవిస్తామో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు

ల్యాబ్ టెక్నీషియనలపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉంటుందని దయచేసి తప్పుడు రిపోర్టులు పొరపాటున కూడా ఇవ్వద్దని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి హితవు పలికారు. కొంతమంది లాబు టెక్నీషియన్లు అనుభవలేమితో పేషంట్లకు తప్పుడు రిపోర్టులు ఇచ్చారని దీనివల్ల తప్పుడు వైద్యం వారికి అందుతుందని దానివల్ల ప్రాణాపాయ పరిస్థితి వస్తుందని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో చాలా జాగ్రత్తలు తీసుకోవా



లని ఆమె సూచించారు.

ల్యాబ్ టెక్నీషియన్ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా బాధ్యతగా పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ తెలిపారు. అందరూ కలిసికట్టుగా నాణ్యమైన సేవలు అందించాలని తప్పుడు రిపోర్టుల వల్ల ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని తెలిపారు. మున్సిపాలిటీ నుండి అసోసియేషన్ కోసం తమ వంతు సహకారం ఎల్లవేళలా అందుతుందని తెలిపారు.

### శభాష్ లక్ష్మణ్..

తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ తనకంటే, అందరికంటే గొప్ప వ్యక్తి ఇక్కడ ఉన్న వాళ్ళలో యువసత్తా లక్ష్మణ్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ చేసే పనిలో తమ స్వార్థం చూసుకుంటారని, కానీ ఎలాంటి స్వార్థం లేకుండా రక్తదానం చేస్తూ ప్రాణాలు కాపాడుతూ జనం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నాడని అభినందించారు. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్, పోలీసు శాఖ, జర్నలిస్టులు చేసే సేవలకు వెలకట్టలేమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మంచి మార్గంలో, నిజాయితీగా ముందుకు వెళ్లే వారికి తాను పూర్తిస్థాయిలో అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ లక్ష్మి, కృష్ణారెడ్డి, కౌన్సిలర్ అప్పి, జిల్లా అధ్యక్షులు అరవింద్

షాద్ నగర్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మహాబోధి ఆమరు,సురేష్, నవీన్ చారీ, పండు నాయక్లు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# భైంసాలో కలుషిత తాగునీటి సమస్యపై కలెక్టర్ కఠిన ఆదేశాలు

- రమజాన్, ఈద్-ఉల్-ఫితర్, ఉగాది దృష్ట్యా వెంటనే చర్యలు
- మిషన్ భగీరథ అధికారులకు హెచ్చరిక




**నిర్మల్, అక్షిత బ్యూరో:**

భైంసా పట్టణంలో ఇటీవల కలుషిత తాగునీటి సమస్యపై వస్తున్న ఫిర్యాదులను గమనించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెంటనే స్పందించి మిషన్ భగీరథ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. రమజాన్ మాసం, రానున్న ఈద్–ఉల్–ఫితర్ మరియు ఉగాది పండుగలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమస్యపై భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తు మరియు వైస్ చైర్మన్ మిర్జా ఇద్రిస్ బేగ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కలుషిత తాగునీరు సరఫరా అవుతున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వారు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు భైంసా మిషన్ భగీరథ అధికారులు వెంటనే శుభ్రపరిచే మరియు మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు.

త్వరలోనే పట్టణంలో కలుషిత తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ కమిషనర్ వై. నవీన్, కౌన్సిలర్ దిలీప్‌తో పాటు మున్సిపాలిటీకి చెందిన ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## టీజేఏ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా రావుల సత్యనారాయణ



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా రావుల సత్యనారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఆర్ గౌరీ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఉమ్మడి జిల్లాలో యూనియన్ కార్యకలాపాలకు నాయకత్వం వహించను న్నట్లు ఆయన జారీ చేసిన నియామక పత్రంలో పేర్కొ న్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమంలో చాలా సంవత్స రాలుగా రావుల సత్యనారాయణ చురుకుగా పాల్గొంటు న్నారు. తన నియామకం పట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా నియమించడం పట్ల అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ గౌరీలకు, రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జనాభా గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** 2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలు, దేశాభివృద్ధికి కీలకమని, జనగణన కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జనాభా గణన–2027 నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్), గృహాల గణన నిర్వహించబడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందనీ. రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు.


ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు.

అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి చంద్రకళ, హైదరాబాద్‌కు చెందిన సంయుక్త సంచాలకులు డి. సుబ్బరాజు, గణాంక అధికారి ఎస్. సతీష్ మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,సిపిఓ చంద్రకళ, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మాతృమూర్తి మంగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** కడ్తాల్ మండలం చెల్లంపల్లి గ్రామం శ్రీ శ్రీనివాస గార్డెన్లో మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ దశదినకర్మ కార్య క్రమానికి మాజీ తెలంగా రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొని మంగమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి పద్మ నర్సిమా ముదిరాజ్ మాజీ సర్పంచ్ జ్యోత్తయ్య, వెల్జాల్ సర్పంచ్ వెంకటేష్, వెంకటేష్ అన్న మిత్రమండలి ముఖ్యనాయకులు బుచ్చి బాబు, చౌటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కవయిత్రి మొల్లను ఆదర్శంగా తీసుకోవాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**

కవయిత్రి మొల్లను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఉన్న మొల్ల విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొల్ల ఆదర్శ మహిళ అని, 16వ శతాబ్దంలోనే విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప కవయిత్రి అని తెలిపారు. రామాయణం టీవీ సీరియల్ నిర్మాణ సమయంలో ప్రామాణిక గ్రంథాలుగా తీసుకున్న వాటిలో రంగనాథ రామాయణం తో పాటు మొల్ల రచించిన మొల్ల రామాయణం కూడా ఉండటం గర్వించదగ్గ విషయమని అన్నారు.

పాలమూరు బిడ్డలకు నాణ్యమైన విద్యను అందిస్తే వారు ఉన్నతంగా ఎదగడమే కాదు భావితరాలకు మార్గదర్శకులవుతారని ఆయన పేర్కొన్నారు. కులవృత్తుల వారికి ఉన్న నైపుణ్యాలు అమెరికా వంటి అగ్రదేశాల్లో పట్టాలు పొందిన వారికంటే ఏమాత్రం తక్కువ కాదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమాజం అభివృద్ధి చెందాలంటే పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య శిక్షణ అవసరమని భావించి, మహబూబ్‌నగర్ యువత కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి ఏ టి సి సెంటర్ ఏర్పాటు చేయించామని, అలాగే మహిళలకు నైపుణ్యాలు పెంపొందించేందుకు మహబూబ్ నగర్ ఫస్ట్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. అదనంగా టాస్క్ సెంటర్ ద్వారా కూడా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఎంబీసీ అంటే వెనుకబడిన తరగతులు కాదని, "మోస్ట్ పవర్‌ఫుల్ ఇన్ స్కిల్స్" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మన పిల్లలకు మంచి విద్య అందుబాటులో ఉందని, 5వ తరగతి నుంచే ప్రవేశాలు కల్పిస్తారని, అందుకు ఎలాంటి సిఫార్సులు అవసరం లేదని స్పష్టం చేశారు. అలాగే కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని, వచ్చే జయంతి వరకు జీఓ తీసుకుస్తమన్నారు. ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రికి ఇప్పటికే వినతి చేసినట్లు తెలిపారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశంపై మాట్లాడుతామని చెప్పారు. అంతేకాదు మొల్ల జీవిత చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాలలో చేర్చాలని రిప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు బుగ్గన, నియోజకవర్గం అధ్యక్షులు నాగన్న, నాయకులు శేఖరాచారి, ఆంజనేయులు, మాసయ్య, సారంగి లక్ష్మీకాంత్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**- సర్పంచ్ బెట్టరీ రేణుక నాగరాజు**

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలనా –ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సర్పంచ్ బెట్టరీ రేణుక నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ ఎక్కడైతే నీళు నిలువ ఉంటున్నాయో అక్కడ బ్లీచింగ్ పౌడర్ వేస్తూ ఇట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మీ ఇంట్లో నీళ్లు బయటకు రాకుండా ఇంకుడు గుంతలు తీసుకోవాలని సూచించారు . మురుగు నీరు



రోడ్లపైకి వదలరాదని తెలియజేశారు. వాటర్ ట్యాకుల దగ్గర మోరి కాలువల దగ్గర బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంజుల .కార్యదర్శి నాగశేషు. ఆశలు కర్ణ. రాణి .నీలమ్మ. రేణుక. పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




## పల్లె బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ పి.వినోద్ కుమార్

**గద్వాల, అక్షిత న్యూస్:** గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో పల్లె బస్తీ దవాఖానను గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్ విజిట్ చేయడం జరిగిం ది. ఈ సందర్భంగా అధికారులు విధుల కు సక్రమంగా హాజరుకావ డం లేనం దున వల్ల సర్పంచ్ అసం తృప్తి వ్యక్తం చేశారు సర్పంచ్ సం బంధిత మండల అధికారి తో చర వాణి ద్వారా పల్లె బస్తీ దవాఖాన డాక్టర్, స్టాఫ్ విధుల పట్ల అలస త్వం ప్రవర్తిస్తున్న వారి గురించి తెలపడం జరిగింది.అలాగే దవా ఖాన రిజిస్టార్ లను పరిశీలన చేయడం జరిగిం ది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని శాఖల అధి కారులు క్రమంగా వారి విధు లకు హాజరై గ్రామ ప్రజలకు అందుబా టులో ఉండాలి.ఇక నుండి గ్రామం లో ఆకస్మికంగా తనిఖీలు ఉంటా యి కనుక అధికారులు మీ బాధ్య తను సక్రమంగా నిర్వర్తిం చగల రు.అలాగే గ్రామ పంచా యతీ కార్యాలయంలో ఇన్విటేషన్ ఇ చ్చిన మీటింగ్లకు కచ్చితంగా హాజరు కావాలి అన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



**చిట్యాల,అక్షిత న్యూస్:** చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన కాసోజు ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో శుక్రవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంస్థ తరఫున 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న ప్రజలకు తోడుగా ఉండటం ఆసరా సంస్థ లక్ష్యమని అన్నారు.

## అకాల మరణం చెందిన మహిళా హోంగార్డు నాగమణి కుటుంబానికి తోటి హోంగార్డుల ఆర్థిక సహాయం

### ఎస్పీ డి.జానకి చేతుల మీదుగా నగదు అందజేత

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన మహిళా హోంగార్డు నాగమణి (HG-297) కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గత నెల 16వ తేదీన మహిళా హోంగార్డు నాగమణి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆమె కుటుంబానికి తోడ్పాటుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా రూ.1,01,116/- (ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) పోగుచేసి, నాగమణి కుమారుడు శ్రీనివాసులుకి అందజేశారు. ఈ మొత్తాన్ని



జిల్లా ఎస్పీ డి.జానకి, చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తోటి హోంగార్డు కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అందరూ కలిసి పెద్ద మనసుతో సహాయం చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సంఘీభావం పోలీస్ కుటుంబంలో ఉన్న ఐక్యతను, మానవత్వాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. నాగమణి పోలీస్ శాఖకు అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆమె కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్.ఐ. అశోక్ కుమార్, ఎం.టి.ఓ నాగేష్, హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, స్వామి గౌడ్ తదితర హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో నాగమణి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ నివాళులు అర్పించారు.

## ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే జియంఆర్

**దేవరకద్ర, అక్షిత న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సన చారిటబుల్ ట్రస్ట్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల ఫ్రీ క్యాన్సర్





స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా సన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారి తల్లిదండ్రులను అభినందించి, వారి ట్రస్ట్ సేవలను కొనియాడిన ఎమ్మెల్యే తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును, వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించి, చికిత్స తీసుకుంటే క్యాన్సర్ ప్రాణాంతకం కాదని, మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు.

## సంజయ్ కుమార్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** శుక్రవారం జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను, పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను బహుకరించారు. అడిషనల్ డీజీపీ ను కలిసిన వారిలో కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, తదితరులు ఉన్నారు.



### యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ..

## ఖమ్మంలో పెన్షనర్ల ప్రదర్శన ధర్నా

**ఖమ్మం /అక్షిత బ్యూరో:**
భారత ప్రభుత్వం యుద్ధ నివారణ చర్యలు చేపట్టి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ వందలాది పెన్షనర్లు నగరంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి మానవహననాన్ని ఆపాలి పర్యావరణాన్ని కాపాడాలని పెన్షనర్లు ప్లకార్డులు చేతపట్టి వైరా రోడ్ లోని పెన్షనర్స్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో యుద్ధాన్ని ఆసరాగా చూపి నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ నివారణ కు పూనుకోవాలని తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా ఇరాన్ పై దాడులు నిర్వహించడంతో దాని ప్రభావం భారతదేశంలో పడుతున్నదని బడి పిల్లలు అని చూడకుండా పాఠశాలల మీద బాంబులు వేయటం న్యాయం





కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు కార్యదర్శి టి జనార్ధన్ పి జానయ్య సీనియర్ నాయకులు సి బాబురావు తో పాటు ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు ఆర్ రాధాకృష్ణ దొడ్డ రమేష్ జి ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు సత్యనారాయణ వెంకటపతి రాజు ఆంజనేయులు పని రాజ్ కుమార్ గోవిందు మోహన్ దాస్ వెంకటేశ్వర్లు భాస్కర్ రెడ్డి గురవయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కొరవడిన కార్మికుల సంక్షేమం

### సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**
జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ ఎం. సుదర్శన్ రెడ్డిని కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికీ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫల మవుతోందని విమర్శించారు. కార్మికులకు ఉపయోగపడని సిఎస్సి హెల్త్ టెస్టులు నిర్వహిస్తూ వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపిస్తూ,సిఎస్సి హెల్త్ టెస్టులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసి, నేరుగా వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.
జీవో నెంబర్ 12ని సవరించి కాన్పు,పెళ్లి కానుకకు ప్రస్తుతం ఇస్తున్న రూ.30 వేల నుండి ఒక లక్షకు పెంచాలని,సహజ మరణానికి ఇస్తున్న రూ.2 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.జిల్లాలో కార్మిక శాఖ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఏసీఎల్, ఏఎల్ఓ,జూనియర్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.భర్త మరణంతో దరఖాస్తు చేసుకున్న మహిళలు ఆవేదన ఆవేదన చెందుతున్న పరిష్కరించటంలో ఉద్యోగులు విఫలమవుతున్నారని, వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలని చెప్పారు.60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.5 వేల పెన్షన్ సౌకర్యం





కల్పించాలని కోరారు. బైక్ ప్రమాదంలో మరణించిన కార్మికుడికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలనే నిబంధనను తొలగించాలని కూడా డిమాండ్ చేశారు. అదే విధంగా వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని,శేష నిధులను కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని,2009 నుంచి రీన్యువల్ కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే రీన్యువల్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్,కోశాధికారి కొత్తపల్లి శివకృష్ణ,సహాయ కార్యదర్శి కందుల నాగలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు ధనావత్ నెహ్రూ, ములకలపల్లి పద్మ,నార్ల రంగయ్య, వంగాల శేఖర్,చిక్కుళ్ల ఉపేందర్, గుంజా రవీందర్,కొమర రాజు, మల్లెపాక సోమయ్య,రూపావత్ ఏడుకొండలు,షేక్ నాగుల్ మీరా, కంచుపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పెన్నుల పంపిణీ

### తల్లిదండ్రుల కలలు సాకారమయ్యే తరుణం

### ఆత్మవిశ్వాసంతో మీరు రాసే పదవ తరగతి పరీక్షలే మీ ఉన్నత ప్రగతికి సోపానాలు

### ఎబివిపి నాయకులు వినయ్ కుమార్

**మక్తల్, అక్షిత ప్రతినిధి:** మఖ్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ఎంజేపీ గురుకల లో శుక్రవారం నాడు ఏబీవీపీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పెన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు వినయ్ కుమార్, మరియు పాఠశాల ప్రిన్సిపాల్ రాములు,ఖాజా మోహినుదిన్ సార్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ,పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.
అలాగే కష్టపడి చదివి తమ తల్లిదండ్రులు మరియు పాఠశాలకు గర్వకారణంగా నిలవాలని సూచించారు విద్యార్థినులు మంచిగా చదివి ఉన్నత మైన ఫలితాలను సాధించి తల్లిదండ్రులను మరియు పాఠశాలకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు పరీక్షల సమయంలో విద్యార్థినులకు ఉపయోగపడే విధంగా 10వ తరగతి



విద్యార్థులకు ఎగ్జామ్ పెన్స్ అందజేశారు. విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమాన్ని ఆనందంగా స్వాగతించారు.
విద్యార్థినులు ఈ కార్యక్రమాన్ని సంతోషంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,ఏబీవీపీ నాయకులు రంజిత్, ఆనంద్, నాని, కిషోర్,నవీన్,భాను కార్యకర్తలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపట్టాల పంపిణీ

### ఉప్పరిగడ్డలో లబ్ధిదారులకు పట్టాలు

### గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అభినందనీయం

### సర్పంచ్ చందు నాయక్

**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి:** ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ చందు నాయక్ ఆధ్వర్యంలో ఎంపికైన లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. గతంలో మొదటి విడత కింద 9 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా, వాటిని పూర్తి చేయడం జరుగ తుందని, ప్రస్తుత రెండో విడతలో మరో 5 మందికి పట్టాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంలో స్థానిక ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవ, సహకారం మరువలేని





దని సర్పంచ్ చందు నాయక్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇళ్ల అవసరం ఉన్న మరికొందరి కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, మరో 15 ఇళ్లు మంజూరు చేయడానికి ఆయన సానుకూలంగా స్పందించారని, త్వరలోనే వాటిని కూడా లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు. తమకు ఇళ్ల పట్టాలు అందడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీలత తిరుపతి, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు భీమ్లా నాయక్, బొజ్యానాయక్, గజేంద్ర నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాకేష్ కుటుంబాన్ని పరామర్శించిన తోటి స్నేహితులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన దొమ్మాట కనకయ్య కుమారుడు రాకేష్ (24) అనే యువకుడు హైదరాబాద్ మల్కాజ్గిరి ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న టెన్త్ క్లాస్ 2016బ17 బ్యాచ్ దొమ్మాటరాకేష్ తో చదువుకున్న తోటి మిత్రులు గ్రామంలో మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి,తోటి మిత్రుడు రాకేష్ మా నుండి దూరమై వెళ్లిపోయాడని తన స్నేహితులు బాధపడుతూ, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మృతుని స్నేహితులు.



## రక్త దానము చేసి ప్రాణదాతలు కండి...

### జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:**
రక్త దానము చేసి ప్రాణదాతలు కావాలని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారిచే నిర్వహిస్తున్న రక్త దాన శిభిరంను మెడికవర్ హాస్పిటల్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిభిరంను కలెక్టర్ హరిత అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా రక్త దానం చాల గొప్పది అన్నారు. రక్తదానంతో మరొకరి ప్రాణాలు నిలబెట్టిన వారౌతామన్నారు. ఉద్యోగులు అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎత్తు, బరువు, బిపి,జి ఆర్ బి ఎస్, ఇ సి జి, కంటి వైద్య, పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరు ఈ పరీక్షలు ఉచితంగా చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాఅభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సీతారాం, జిల్లా పంచాయతి అధికారి భిక్షపతి గౌడ్, మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్‌కు చెందిన వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేత

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** మండలంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను స్టైంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గౌడ సంఘం యువ నాయకులు బత్తిని రాజు సహకారంతో అందజేసినట్లు స్ట్రైంత్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర నరేష్ తెలిపారు. ముఖ్య అతిథిగా రామన్నపేట ప్రభుత్వ బాలికల ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓ జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని బాలికలకు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేసి



అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. స్ట్రైంత్ ఫౌండేషన్ ఫౌండర్ ఒ చైర్మన్ ఎర్ర నరేష్ మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదివి జ్ఞానం సంపాదించుకోవాలని, విద్యే మనిషికి నిజమైన సంపద అని పేర్కొన్నారు. పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బత్తిని రాజు, ఆవుల సాయి, ఆవుల మత్స్యగిరి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## కొండాయిగూడెంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి:**
మండల పరిధిలోని కొండాయిగూడెం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డిలు హాజరై,



కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా అంజన్ రెడ్డి మరియు సర్పంచ్ మాట్లాడుతూ.. అభివృద్ధి ప్రదాత, మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు అంబటి మోహన్ రెడ్డి, దొంగరి సునీత శోభన్ బాబు, నాయకులు కందుల నాగిరెడ్డి, వీరారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నే దామోదర్ రెడ్డి, కుందూరు వీరారెడ్డి, వెంకటరెడ్డి, కేతిరెడ్డి గోపిరెడ్డి, ప్రతాపరెడ్డి, ఉపేంద్ర చారి, ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రాము మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేయాలి

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా విద్యారంగంలో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వ ప్రైవేట్ అన్ని యాజమాన్యాల లు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖధికారి లలిత అన్నరు, శుక్రవారం తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రాస్మా) ఆధ్వర్యంలో. నూతనంగా భాధ్యతలు స్వీకరించిన డీఈఓను జ్ఞాపిక శాలువ పుష్ప



గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. అనంతరం ట్రాస్మా జిల్లా అధ్యక్షులు దేవాబుషణం మాట్లాడుతు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి కిషన్ రావ్ నాయకులు దిక్కొండ సంజీవ్ కుమార్ శీతని ఇప్ప పోచయ్య సుదర్శన్ గౌడ్ రాధాకృష్ణ చారి సాబీర్ అబుబుభాకర్ తులసిదాస్ కొటేశ్వర్ రావ్ నాగేంద్ర కుమార్ ప్రసాద్ సంజయ్ సింగ్ మాహిపాల్ తదితరులు పాల్గొన్నారు

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY తెలుగు దినపత్రిక
శనివారం 14, మార్చి 2026
www.aakshitha.com





## నిర్మల్ హోటళ్లలో తనిఖీలు

**డొమెస్టిక్ సిలిండర్‌లు స్వాధీనం**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ పట్టణంలోని పలు హోటళ్లలో, రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ దేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు జిల్లా పౌరసరఫరాల అధికారులు తెలిపారు. శుక్రవారం 16 హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, గృహావసరాల కొరకు కేటాయించిన 29 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో చట్టానికి విరుద్ధంగా గృహ అవసరాల కొరకు కేటాయించిన సిలిండర్లను వ్యాపార అవసరాల కొరకు ఉపయోగించరాదని అధికారులు తెలిపారు. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాల కొరకు ఉపయోగిస్తే, చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

## నీటి ట్యాంకుల శుభ్రతపై అవగాహన

**- స్వయంగా శుభ్రపరిచిన కమిషనర్**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో నీటి ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి స్వయంగా నీటి ట్యాంకును శుభ్రపరిచి, ట్యాంకులను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో సిబ్బందికి మరియు ప్రజలకు వివరించారు. నీటి ట్యాంకులను నిరంతరం శుభ్రపరచడం




ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బైరిసెట్టి రవి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి , ఏఈ నవీన్ కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ డి. ప్రణీల్ కుమార్ , శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. శంకర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.
పట్టణంలో పరిశుభ్రత మరియు ప్రజారోగ్య పరిరక్షణ కోసం మున్సిపాలిటీ తరఫున ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలన

**-మండల విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**
రాయపోల్ మండలంలో నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా మండలంలోని పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట్ పాఠశాలల్లో ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని రెండు పరీక్ష



కేంద్రాల్లో విద్యార్థులకు కావలసిన ఫర్నిచర్, త్రాగునీటి వసతి, తరగతి గదులను పరిశీలించడం జరిగింది. పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ఏప్రిల్ 13 వరకు కొనసాగుతాయి అని తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట్ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ పరీక్షా కేంద్రంలో 219 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు వ్రాసి రాయపోల్ మండలాన్ని ఉత్తీర్ణత శాతం జిల్లా లో మొదటి స్థానంలో ఉంచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని
మండల విద్యాధికారి ఎస్ .రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సేవ్ సింగరేణి పోస్టర్లు విడుదల

**ఏప్రిల్ సమ్మె విజయవంతం చేయాలని పిలుపు**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ఏఐటీయూసీ నాయకులు, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ ఆధ్వర్యంలో ఆర్కేపీ సిహెచ్పిలో సేవ్ సింగరేణి కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్‌లో యూనియన్ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి అక్బర్ ఆలీ మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం అధికమైందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం సింగరేణిని దోచుకుందని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అంతకంటే ఎక్కువగా వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. టెండర్లలో కమిషన్లు తీసుకోవడం



జరుగుతోందని, సింగరేణికి రావాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఒప్పుకున్న అంశాలను సర్క్యులర్ రూపంలో ప్రకటించాలని, సింగరేణి కార్మికుల సాలరీలపై విధించే ఇన్కమ్ టాక్స్‌ను సంస్థే భరించాలని కోరారు. సొంతింటి పథకాన్ని అమలు చేయడం తో పాటు కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇంటర్నల్ కార్మికులతో భర్తీ చేయాలని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు అందించాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, పిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, అసిస్టెంట్ సెక్రటరీ మాదాసి వేణుగోపాల్, కమిటీ సభ్యులు కృష్ణస్వామి, మండల శ్రీనివాస్, కుంభం శ్రీనివాస్, వెంకటస్వామి, శ్రీకాంత్, రజిత, అనిత, మానస తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట ప్రణాళికతో "మిర్యాల" ప్రగతి

- **ప్రగతి పథంలో పల్లె పట్నం**
- **అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు**
- **సమస్యలకు తావివ్వొద్దు**
- **కలెక్టర్ చంద్ర శేఖర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం టీఎన్ఆర్ గార్డెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి పది ప్రధాన అంశాలను తీసుకొని వాటిపై అవగాహనతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై ప్రజలకు తెలియజేసేందుకు చేపట్టడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించామన్నారు. అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓలు గ్రామాల వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపించాలని, అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో, మున్సిపల్ ప్రాంతాలలో చర్చించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ –3 నుండి ఎల్–1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని , ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 14 నుండి జరిగే ఎస్ఎస్సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు.

పశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని, వాణిజ్యపరమైన సిలిండర్లకు మాత్రమే కొరత ఉందని అందువల్ల ప్రజలు అపోహలను నమ్మవద్దని, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయమై గురువారమే ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశం




నిర్వహించడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను అక్రమంగా కమర్షియల్ కు వాడిన 16 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు, మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులందరు కలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారున్నారని, వారికి విద్య, వైద్యా రంగానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. వచ్చే వానకాలం సీజన్లో యూరియా మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా రైతులకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలు, మండలాలలో పర్యటించి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని, అంతేకాక సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధుల అంచనాలను రూపొందించి సమర్పించాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజాభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, నియోజకవర్గంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని,




ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం, ప్రస్తుత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిన స్థాయి పెంచడం అదనపు భవన, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, రింగ్రోడ్డు ఏర్పాటు, విద్య, వైద్యానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లా డుతూ పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నామని ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో సంస్కరణలు తెచ్చిందన్నారు. ఈ సందర్బంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా పరిషత్ సిఇఒ ప్రేంకరణ్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శ్రీనివాస్, డిఆర్డిఓ వై. శేఖర్ రెడ్డి, డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ జి.శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఎల్.పి.జి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

**గృహావసరాలకు, విద్యాలయాలకు,**
**ఆసుపత్రులకు ఎల్.పి.జి సరఫరాలో లోటు రానివ్వము**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** జిల్లాలోని గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం ఎల్.పి.జి సరఫరా, వ్యవసాయ పంటలకు సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ కు సంబంధించి రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు.

ఇరాన్ పై యుద్ధం, హర్మూజ్ గుండా రావాల్సిన చమురు నౌకలు ఆగిపోవడం వంటి సమస్యల వల్ల ఎల్.పి.జి సిలిండర్ల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలెండర్ల సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకునేందుకు జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేస్తూ తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లను సూచించారు. జిల్లాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిలిండర్ల వినియోగం, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . గృహావసరాలకు వాడే సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, కమర్షియల్ వినియోగాలకు డొమెస్టిక్




సిలిండర్లు వాడకుండా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ ద్వారా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఇరిగేషన్ పై సమీక్షిస్తూ రబీ పంటలు కోతలు పూర్తి అయ్యే వరకు రైతులకు సాగు నీటి సమస్య అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగు నీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగు తాగునీటికి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోరు బావుల పై ఆధారపడిన రైతులకు విద్యుత్ సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులు కేవలం వరి పంట సాగు మాత్రమే చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను సూచించారు. ముఖ్యంగా పామాయిల్ పంటల సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......

ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాలో 250277 ఎల్పిజి కనెక్షన్లు ఉన్నాయని, గృహావసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, గృహావసరాలకు, విద్యాలయాలకు, వైద్య ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి. 15 రోజులకు బదులు 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగింది తప్ప ఎక్కడ సమస్య లేదని తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో 411002 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, జవారి , వేరుశెనగ వివిధ రకాల పంట సాగు జరిగిందని, పంట సాగుకు కావలసిన సాగునీటి వినియోగానికి కావలసిన నీటి సరఫరా కి ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ లో 72.4928 టీఎంసీల నీటి నిల్వ ఉందని, రానున్న వేసవికాలంలో జిల్లాలో త్రాగునీటి సాగునీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

రబీ సీజన్ కు సంబంధించి త్వరలో కోతలు ప్రారంభం అవుతాయని అప్పటి వరకు సాగు నీటికి ఎక్కడ సమస్యలు లేవన్నారు. తాగు నీటికి సైతం సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తుగానే గోదాములు చూసుకోవడం, అవసరం మేరకు గన్ని బ్యాగులు సమకూర్చుకోవడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులకు వెల్లడించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ అమరేందర్, ఇరిగేషన్ సి. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ .ఈ పార్థసారథి, నీటిపారుదల శాఖ అధికారి మురళి, సివిల్ సప్లై అధికారి నరసింహారావు, వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు బిపిఎల్ డిస్ట్రిబ్యూటర్ సచిన్, తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత కార్యక్రమం

**గ్రామంలోని మురికి కాలువల వెంట దోమల నివారణకు బీజింగ్ పౌడర్ చల్లుట**
**డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల నివారణే ప్రధాన లక్ష్యం**
**గ్రామంలోని నర్సరీలో మొక్కల సంరక్షణ చర్యలు**
**మామిడిపల్లి గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్**

**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చురుకుగా అమలు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచడం, దోమల వ్యాప్తిని అరికట్టడం మరియు గ్రామాన్ని ఆరోగ్యకరంగా ఉంచడం లక్ష్యంగా ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మురికి కాలువలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలు మరియు దోమలు ఎక్కువగా పెరిగే ప్రాంతాల్లో బీజింగ్ పౌడర్ చల్లి దోమల పెరుగుదలను నివారించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామంలో మురికి కాలువలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలు ఉండటంవల్ల దోమలు పెరిగి ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అందుకే ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో శుభ్రత చర్యలను మరింత బలోపేతం చేస్తున్నామని అన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. అదేవిధంగా గ్రామంలోని నర్సరీలో పెంచుతున్న మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పచ్చదనం పెంపొందించడం గ్రామ అభివృద్ధిలో ముఖ్యమైన అంశమని, మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు గ్రామానికి అందాన్ని తీసుకువస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన హరిత కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ఎక్కువగా మొక్కలు నాటడం జరుగుతోందని, వాటిని రక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, గ్రామాన్ని పరిశుభ్రంగా మరియు




ఆరోగ్యవంతంగా ఉంచేందుకు నిరంతరం చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుండెబోయిన సతీష్, గ్రామపంచాయతీ కార్యదర్శి వేముల వెంకటేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ యాకూబ్ షరీఫ్, వార్డు మెంబర్ పేరాల ఈశ్వర్, డి.ఎస్.పి పార్టీ నాయకులు పేరాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మంచినీళ్ళ మహేంద్రర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భైరబోయిన పురుషోత్తం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా బోర్డు పరీక్షలు వ్రాయాలి

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్**

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**
ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గత ఆదివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా టాలెంట్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి కార్యక్రమం రామన్నపేట మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ఎలాంటి భయాందోళనకు గురి అవ్వకుండా ఒత్తిడి లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని పరీక్షల సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మొబైల్ ఫోన్స్ వాడొద్దని సరైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పరీక్షలు రాసి వారికి, వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ జిల్లాలో రామన్నపేట మండలం మొదటి స్థానంలో వచ్చే విధంగా విద్యార్థులు మంచి ప్రయత్నం చేయాలన్నారు మండల స్థాయిలో మొదటి బహుమతి కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ సుంచు ప్రణతి ద్వితీయ బహుమతి వివేకనంద హై స్కూల్ కట్ట హారిణి సాధించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ఎఫ్ఐ నాయకులు బుంగ చంటి ఎరుముల శంకర్ భుఖ్య సంతోష్ నవదీప్ తదితరులు పాల్గొన్నారు



## ఆకట్టుకున్న స్వపరిపాల దినోత్సవ వేడుకలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండలంలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికా రుల వేషధారణలో పాఠాలు బోధిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారా యణ, సర్పంచ్ వెంకట రెడ్డి పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ప్రధానోపాధ్యాయులు గోపయ్య, ఏడుకొండలు తెలిపారు.

## ఈదులవాడ సర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డి సి సి అధ్యక్షురాలు సుగుణక్క, అజ్మీర శ్యాం నాయక్**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామ సర్పంచ్ చిలుకూరి కళ్యాణి-సతీష్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు వార్డు సభ్యులు మిట్ట పద్మ,సత్యనారాయణ, మానస, శ్రవంతి



అలాగే నాయకులు సాయి వంశీ, సత్తయ్య, రమేష్, రాజేందర్, సురేష్, వెంకటేష్, సంతోష్ తదితరులు కూడా పార్టీలో చేరారు. ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల పక్షాన చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** పార్టీలకు అతీతంగా అందరి గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని ఇందుకు గ్రామస్తులు సహకారం అందించాలని సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం అహ్మద్ నగర్ సర్పంచ్ షేక్ అలీ స్పష్టం చేశారు. శుక్రవారం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన వీధులను యువత సహకారంతో శుభ్రం చేశారు అలాగే పల్లె ప్రకృతి వనం వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని మురికి కాలువల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. చిత్తచెదరని మురికి కాలువలో వేయకూడదని.




మన గ్రామాన్ని మనమే ఆదర్శంగా అభివృద్ధి చేసుకుంటే మరిన్ని నిధులు వస్తాయని దీనికి ప్రతి ఒక్కరు సహాయ సహకారం అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కారానికి మంచి అవకాశం వచ్చిందని ఈ అవకాశాన్ని పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరూ ఏకమై గ్రామ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్. గ్రామపంచాయతీ పాలకవర్గ గ్రామ యువకులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రంజాన్ రేషన్ కిట్ల పంపిణీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
ఖమ్మం నగరం నందుగల 14వ డివిజన్ గొల్లగూడెం రాజన్నపేట కాలనీలో లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్




వ్యవస్థాపకులు షేక్ జానీమియా మాట్లాడుతూ తమ సమస్త సభ్యుల సహకారంతో కాలనీలో నిరుపేద కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేసామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వాలంటీర్స్ షేక్ నజీరుద్దీన్ షేక్ గౌస్ మియా షేక్ నజీర్ షేక్ కన్నం సాహెబ్ షేక్ చిన్న జానీ మియా షేక్ షరీఫ్ ఇమామ్ మధార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల మున్సిపాలిటీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**జడ్చర్ల, అక్షిత న్యూస్:**
జడ్చర్ల పట్టణం బాదేపల్లి లో నూతనంగా నిర్మించిన జడ్చర్ల పురపాలక సంఘం కార్యాలయం భవనాన్ని శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జడ్చర్ల పురపాలక సంఘం కౌన్సిలర్లు, ఛైర్పర్సన్, మున్సిపల్ అధికారులకు, జడ్చర్ల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత పది సంవత్సరాల బి. ఆర్.యస్ పాలనలో రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో నెట్టారని, ఆ అప్పులకు ప్రతి సంవత్సరం సుమారు ?75,000 కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటునప్పటికీ , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా గత రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ?500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు ?2 లక్షల వరకు రుణమాఫీ, సన్న రకం వడ్లు పండించే రైతులకు క్వింటాల్‌కు ?500 ప్రోత్సాహకం, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

ఇవే కాకుండా ఇంకా అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉందని ఆయన అన్నారు.దానికి ప్రజల మద్దతు కావాలని అన్నారు. గత సర్పంచ ఎన్నికల్లో, అలాగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని మరొక్కసారి వారి విశ్వాసాన్ని మా పార్టీ మీద చూపారు. అదే ప్రోత్సాహంతో మా



ప్రభుత్వం గ్రామాలలో పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అందేలా చేయడానికి 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అట్టడుగు పేద ప్రజలకు సంక్షేమ మరియు అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించారు.

ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, పురపాలక సంఘం కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణా రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మున్సిపల్ ఛైర్పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ, మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తామని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇన్‌చార్జ జిల్లా పంచాయతీ అధికారి , జడ్పి సీఈఓ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కొనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నేనేం చేయాలో చెప్పు సోమన్న

- హామీ ఇస్తున్నా... తప్పక నెరవేరుస్తా
- ఆరోగ్యం జాగ్రత్త... త్వరగా కోలుకోవాలి
- ఉద్యమకారులకు తప్పక న్యాయం చేస్తాం
- తెలంగాణ ఉద్యమకారుడు బత్తుల సోమయ్యను పరామర్శించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**
నేనేం మీ కోసం చేయగలనో చెప్పు సోమన్న నీకు మాట ఇస్తున్నా.తప్పక నెరవేరుస్తా అని మంత్రి పొంగులేటీ సోమన్నకు హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ ఉద్యమకారుడు బత్తుల సోమయ్యతో పాటు అతని సతీమణి తీవ్రంగా గాయపడ్డారు. కొద్ది రోజుల క్రితమే ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు పరిధిలోని ఆటోనగర్ లో ఉన్న సోమయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య ఉద్యమకారులకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యమంలో ఎన్నో త్యాగాలు చేసిన వారి కుటుంబాలు నేడు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నాయని అమరవీరుల తల్లిదండ్రులకు పట్టెడన్నం పెట్టే వాళ్లు కరువయ్యారని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రిని సోమయ్య కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల్లో ప్రధానమైనది కార్పోరేషన్ ఏర్పాటు అని వెంటనే అమలు చేసేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే సబ్ కమిటీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అర్హత ఉన్న ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని కోరారు.

**సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తాం**

సోమన్న మీరు సూచించిన ప్రతీ అంశము న్యాయమైనదే. మీరు మీకోసం ఏదీ అడగడంలేదు. ఉద్యమకారుల కోసమే అడుగు



తున్నారు. వాటిని పరిష్కరించేందుకు సీఎంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఆస్పత్రికి అయిన ఖర్చులు సీఎంఆర్ఎఫ్ (సీఎం రిలిఫ్ ఫండ్) ద్వారా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆరోగ్యం జాగ్రత్త మీరు త్వరగా కోలుకోవాలని సూచించారు.మంత్రి వెంట మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి రామ సహాయం నరేష్ రెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి క్రిష్ణ, కుక్క సత్యం తునికిపాటి చారీ వడ్తియా రాజేష్ నాయక్ రామాంజనేయులు బొలికొండ పాపయ్య జంపాని అంజయ్య వడ్డెబోయిన వెంకటేశ్వర్లు ఉల్లంగి పద్మ, కొక్కెర శ్రీనివాస్ కొట్టం రంజితా రెడ్డి కొట్టం శిరీష భూక్యా సురేష్ నాయక్ అప్పలనేని రామారావు పసునూరి అనిల్ మోహన్ రావు, అశోక్ సింగ్ వెంపటి వెంకన్న అంబాల రామారావు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక

**99 రోజుల యాక్షన్ ప్లాన్**

**మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక నేడు ప్రారంభమై జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్. విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం, క్రీడలు, యువత, నైపుణ్యాలు వంటి అంశాలపై విడతల వారీగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే పరిశుభ్రం అయ్యే విధంగా రోజుకో వీధిలో శ్రమదానం ద్వారా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టాలని పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి ప్రాంగణంలో నెలకొన్న చెత్తా చెదారన్నీ పారపట్టి శుభ్రం చేసిన మాజీ యంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి, 6 నుండి 15 వరకు నిర్వహించే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా అన్ని వీధులు, వార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు పరిశుభ్రం చేసే కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరు తమ ఇల్లు, తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా కృషి చేయాలని తద్వారా రాబోయే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని తెలియజేశారు.చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైనేజీ క్లీనింగ్ చెత్త చెదారాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతిరోజు గ్రామ




పంచాయతీ సిబ్బంది వచ్చి మీ చెత్తను తీసుకెళ్తారని మీరు ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల అంటువ్యాధులు దోమల బెడద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అదేవిదంగా 12 వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించే విధంగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని వార్డ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవికుమార్, వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆస్పత్రి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేజీబీవీలో వైద్య శిబిరం: పరీక్షల భయాన్ని వీడాలి

**- డాక్టర్ వి.నరేష్**

**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆర్.బి.ఎస్.కె బృందం ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.నరేష్ విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా శనివారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థినులు భయపడకుండా, మానసిక ధైర్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా భయాందోళనలు కలిగితే వెంటనే 14416 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓ ఛత్రు నాయక్, డాక్టర్లు ఆరిఫ్, ధర్మతేజ, సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఎస్.ఓ శైలజ, ఫార్మసిస్ట్ నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్‌లపై నిఘా ఉంచండి

- సాయి కృప ఆసుపత్రి సీజ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా



స్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, కమిటీ సభ్యులు ఐ.ఎం.ఏ డిస్టిక్ ప్రెసిడెంట్ డాక్టర్ చెన్నయ్య, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి నాయక్, అధికారులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ పట్టణంలో ఉన్న సాయికృప ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల ఒక బాలికకు అక్రమంగా అబార్షన్ నిర్వహించారనే ఆరోపణలపై కమిటీ చర్చించింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆసుపత్రిని సందర్శించి సమర్పించిన నివేదికలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సాయికృప ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో ఎక్కడైనా ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్కానింగ్ సెంటర్ల ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో ఉన్న 38 స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ....

జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ లో పొందుపరిచిన నిబంధన మేరకు ఆసుపత్రులు కొనసాగుతున్నాయా లేదా అన్న అంశంపై వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ జరపాలని కోరారు.

స్కానింగ్ సెంటర్ల పై పటిష్ట నిఘా పెట్టాలని, ఇబ్బందులు ఉంటే పోలీసుల సహకారం తీసుకోవాలని కోరారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రిజిస్ట్రేషన్ మరియు రెగ్యులేషన్ చట్టం, 2010 ప్రకారం, ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు మరియు నర్సింగ్ హోమ్‌ల నిర్వహణ తదితర అంశాలపైనా దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ డిమో రాజగోపాల్ చారి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆసిఫాబాద్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలి

**ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్ , వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం 9వ వార్డులో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ , కౌన్సిలర్ లతో కలిసి పాల్గొని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడమే కాకుండా, స్థానిక ప్రజలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి , ప్రజా ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. కేవలం అధికారుల వల్ల మాత్రమే మార్పు రాదని, ప్రజలు కూడా తమ బాధ్యతగా తడి, పొడి చెత్తను వేరు చేయడం నేర్చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోనే హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అనుసరిస్తే చెత్త సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని ఆయన సూచించారు. కుండీలు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. ప్లాస్టిక్ రహిత ఆసిఫాబాద్ లక్ష్యంలో భాగంగా వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తక్షణమే మానుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించి వీధులను శుభ్రపరిచారు.

దోమల నివారణకు మందు స్ప్రే చేయించడంతో పాటు, మంచినీటి ట్యాంకర్లను శుభ్రం చేసి ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, సాలం బిన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజనంద్, టి.ఎం.సి, ఆర్.పి. మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు, అమర్ బిన్ అహ్మద్,సోన్నెలా పద్మ హఫీజ్, వాజీద్,సోన్నెలా బంటీ,పాల్గొన్నారు.

## సర్పంచ్ విక్రమ్ చొరవతో శితిలావస్థలో ఉన్న స్వర్గపురి రథం పునరుద్ధరణ

**మళ్లీ సేవల్లోకి స్వర్గపురి రథం**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా శితిలావస్థకు చేరుకున్న స్వర్గపురి రథాన్ని పునరుద్ధరించి మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈర్లపల్లి (శివగల్ల) నర్సింహా జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శివగల్ల శ్రీనివాస్ ఏడేళ్ల




క్రితం ఇంద్రపాలనగరానికి స్వర్గపురి రథాన్ని అందజేశారు.అయితే గత రెండేళ్లుగా రథం శితిలావస్థకు చేరుకుంది.

గ్రామ ప్రజల సౌకర్యార్థం సర్పంచ్ గర్దాస్ విక్రమ్, దాత శ్రీనివాస్ చొరవతో సుమారు రూ.1.20 లక్షల వ్యయంతో రథాన్ని మరమ్మతులు చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా గ్రామం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు నిర్వహణ ఖర్చులు చెల్లించి రథాన్ని వినియోగించుకోవచ్చని గ్రామ పెద్దలు తెలిపారు.

www.aakshitha.com
People's voice అక్షిత
AKSHITHA NATIONAL DAILY




## జిల్లాలో గృహ వినియోగ గ్యాస్ సరఫరా విధానం సక్రమంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ :అక్షిత బ్యూరో:** శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీ విధానం, బుకింగ్ ప్రక్రియ మరియు వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ బుకింగ్ నుండి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు.

వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు.ఈ పరిశీలనలో డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఆఫ్ పోస్ట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంపత్ రెడ్డి**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆఫ్ పోస్ట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంపత్ రెడ్డి సూచించారు. శుక్రవారం పోస్ట్ ఆఫీస్‌లో గల పొదుపు ఖాతాల పై అలియాబాద్ మున్సిపల్ లాల్ గడి మలక్‌పేట్‌లో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్





కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లోని సుకన్య సమృద్ధి ఖాతా, రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, తపాలా జీవిత బీమా, టైమ్ డిపాజిట్స్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, అటల్ పెన్షన్ యోజన, పిఎంఎస్బీవై, పిఎంజేజేబివై, ఇన్సూరెన్స్ పథకాలు హెల్త్ ఇన్సూరెన్స్, ఇండియా పోస్ట్ పేమెంట్, బ్యాంకింగ్ తదితర సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ మాలతి, శామీర్ పేట్ సబ్ పోస్ట్ మాస్టర్ సుధీర్, లాల్ గడి మలక్ పేట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రేణుక, వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తాం

**- అలియాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**
అలియాబాదజ్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు స్వచ్ఛమైన నీరును అందిస్తామని మున్సిపల్ ఛైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ భాగంగా శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ కేంద్రంలోని వాటర్ ట్యాంక్ ను కమిషనర్ చంద్రశేఖర్



తో కలిసి ఛైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో క్రమం తప్పకుండా మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి, ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయాలని సిబ్బంది కి సూచించడం జరిగిందని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంటుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్లు గుర్క కుమార్, గూడె వెంకటేశ్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు, ఇంచార్జి రెవెన్యూ ఇన్స్ పెక్టర్ విజయ్ కుమార్, పట్టణ నాయకులు, ప్రజలు సభ్యులు పాల్గొన్నారు.

## డ్రై డే... ఫ్రై డే

**తాగునీటి ఇబ్బందులుండొద్దు**

**తొర్రూరు, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో 8వ రోజులో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రజలకు ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా మంచి నీటి సరఫరా బావులను సందర్శించి రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అలాగే మున్సిపల్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించడం జరిగింది. డ్రై డే ఫ్రైడే సందర్భంగా వార్డులలో నిల్వ ఉన్న




నీటిని తొలగించడం జరిగింది ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తూనం శ్రావణ్ కుమార్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి సోమ రజని రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో గృహోపకరణాల వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

**వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెల్లడి**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:**
సూర్యాపేట జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లకు ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. శుక్రవారం అయన అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు,పౌర సరఫరాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు.సూర్యాపేట జిల్లాల్ 4,15,509 డొమెస్టిక్ కనెక్షన్లు ఉండగా,ప్రస్తుతం జిల్లాలో 17,647 డొమెస్టిక్ సిలిండర్లు,552 కమర్షియల్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కాగా గ్యాస్ బుక్ చేసుకున్న రెండు,మూడు రోజుల్లోనే వినియోగదారులకు సకాలంలో డెలివరీ చేయడం జరుగుతుందని వివరించారు. కమర్షియల్ సరఫరాలో ఏర్పడిన కొరతను అధిగమించేందుకు ఉపశమనం వైపు చర్యలు తీసుకోవడం జరుగుతుశీదని స్పష్టశీ చేశారు.గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను ఎవరైనా కమర్షియల్ గా వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేనందున ప్రజలు ఆందోళనకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని కోరారు. సీనియారిటీ ప్రకారం ఏజెన్సీలు గ్యాస్ ను సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన



స్పష్టం చేశారు.జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సరిపోయినంతగా ఉందని కలెక్టర్ మరోసారి చెప్పారు.గ్యాస్ బుకింగ్ కు సంబంధించి సర్వర్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఈ విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లతో మాట్లాడడం జరిగిందని,త్వరలోనే సర్వర్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎవరైనా ఏజెన్సీ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్

కె.సీతారామారావు,జిల్లా పౌర సరఫరా అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ మందుల నాణ్యత తెలుపండి

**ఔషదాల సరఫరాపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**రాష్ట్ర పరిధిలో మందుల సరఫరా చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే కేంద్ర మంత్రి స్పష్టీకరణ**



**వరంగల్, అక్షిత బ్యూరో:**
వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ఆయుష్ వైద్య సంస్థల్లో మందుల నాణ్యత, నిరంతర సరఫరాపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల్లో వరంగల్‌లోని ప్రభుత్వ ఆయుష్ కేంద్రాల్లో మందుల నాణ్యతపై ఎలాంటి తనిఖీలు నిర్వహించారో వివరాలు ఇవ్వాలని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖను ఎంపీ కోరారు.

అలాగే ఆయుష్ వైద్య కేంద్రాల్లో సరఫరా అయ్యే మందులపై సంవత్సరం వారీగా చేసిన తనిఖీలు, సేకరించిన నమూనాలు, పరీక్షల ఫలితాలు, నాసిరకం లేదా నకిలీగా తేలిన మందుల వివరాలు తెలియజేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని తయారీదారులు లేదా సరఫరాదారులపై తీసుకున్న చర్యలు – లైసెన్స్ సస్పెన్షన్, రద్దు, బ్లాక్‌లిస్టింగ్, బకాయిల వసూళ్లు, కేసులు నమోదు వంటి చర్యలపై వివరాలు కోరారు.

అదేవిధంగా, ఆయుష్ మందుల కొరత లేకుండా ఉండేందుకు నేషనల్ ఆయుష్ మిషన్ లేదా ఇతర కేంద్ర పథకాల కింద డిజిటల్ స్టాక్ మానిటరింగ్ వ్యవస్థ అమలు చేస్తున్నారా అనే అంశంపై కూడా ఎంపీ ప్రశ్నించారు.

**నాణ్యమైన మందులు సరఫరా చేసే బాధ్యత రాష్ట్రాలదే కేంద్ర మంత్రి**


దీనికి సమాధానంగా కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ మాట్లాడుతూ ప్రజారోగ్యం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండే అంశమని తెలిపారు. తెలంగాణలోని వరంగల్ సహా అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రులకు నాణ్యమైన మందుల సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన వివరాల ప్రకారం ఆయుష్ విభాగం ద్వారా మందుల నమూనాలను యాదృచ్ఛికంగా, బ్యాచ్ వారీగా సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నాణ్యత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన మందులనే ఆసుపత్రులకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యతలో లోపాలు తేలితే సరఫరాదారులు తమ ఖర్చుతోనే మందులను వెనక్కి తీసుకుని కొత్తవి అందజేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి జవాబిచ్చారు.

## అక్రమంగా నిల్వ చేసిన 41 గ్యాస్ సిలిండర్లు సీజ్

**ఏక కాలంలో దాడులు చేసిన సూర్యాపేట పోలీసులు**

**గ్యాస్ సరఫరా ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టీకరణ**





**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:**
ఇరాన్,ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావంతో వంట గ్యాస్ పై ప్రభావం చూపుతున్న విషయం తెలిసిందే. అందుకు దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు ప్రైవేటు



వ్యక్తులు ప్రజలకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందించే గ్యాస్ సిలిండర్లను సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిల్వచేసి అక్రమ మార్గంలో ఇతర ప్రాంతాలకు తరలించి అధిక మొత్తంలో సొమ్ము చేసుకునే ప్రణాళికకు తెర లేపారు.వారి కదలికలను గమనించిన సూర్యాపేట పట్టణ ప్రత్యేక పోలీసులు వాటి స్థావరాలను గుర్తించి ఏక కాలంలో దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 41గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు.ఇందులో 21 సిలిండర్లు గృహోపకరణాలకు ఉపయోగకరమైనవి కాగా,మరో 20 సిలిండర్లు వాణిజ్య సంస్థలకు ఉపయోగించేవిగా గుర్తించారు.జిల్లా కేంద్రంలోకి పిఎస్ఆర్ సెంటర్ లో ఈ అక్రమ దందాను కొనసాగించేందుకు తెర లేపిన ఒక వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందించే వంట గ్యాస్ పై ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించిన,అక్రమంగా తరలించినా,వంట గ్యాస్ ధరలపై తప్పుడు సమాచారం ఇచ్చిన అటువంటి వారిపై చట్ట

పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహోపకరణాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్య పరంగా అమ్మకూడదని సూచించారు.

ఇంటితో పాటు హాస్పటల్ వినియోగానికి కావలసిన గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.అందుకు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.నిబంధనల ప్రకారం సంబంధిత ఏజెన్సీలు ఆయా గ్రామాలలో,పట్టణాలలో వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సకాలంలో అందిస్తాయని అన్నారు.ప్రజలు ఆందోళన చెంది గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరవద్దని,గ్యాస్ టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించవద్దని కోరారు.

గ్యాస్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా నకిలీ వ్యక్తులు గ్యాస్ ను బుక్ చేసినట్లయితే అలాంటి వారిని వెంటనే గుర్తించాలని కోరారు.గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న ఏజెన్సీలు బాధ్యతగా ఉండాలని సూచించారు.గ్యాస్ అమ్మకాలకు సంబంధించి పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని వెల్లడించారు.

**బొగ్గుల పొయ్యితో వంటకాలు**

జిల్లా కేంద్రంలో ఓ హోటల్ యజమాని బొగ్గుల పొయ్యి పెట్టిన తన వ్యాపారాన్ని నెట్టుకొస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. తాను ఎన్ని సార్లు గ్యాస్ బుక్ చేయడానికి ప్రయత్నించినా సర్వర్ డౌన్ అనే కారణంతో గ్యాస్ బుక్ కాలేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.కాగా వ్యాపార సిలిండర్ల కొరతతో ఇప్పటికే జిల్లాలో పలు టిఫిన్ సెంటర్లు, భోజనశాలలు, రెస్టారెంట్లు మూత పడిన విషయం తెలిసిందే. ఈ గ్యాస్ కొరత ఇంకొన్ని రోజులు ఇలాగే కొనసాగితే తమ ఉపాధి కోల్పోతామనే ఆందోళనలో వ్యాపారులు ఉన్నట్లు విశ్వసనీ యంగా తెలిసింది.

## నేటి నుండి యస్.యస్.సి వార్షిక పరీక్షలు ప్రారంభం

**ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ అధికారులు.**

**అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచన**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల వ్యాప్తంగా నేటి నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పదో తరగతి పరీక్షల నిమిత్తం విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9.33 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది అని విద్యార్థులు అర గంట ముందు గానే (ఉదయం 8.30 గంటల వరకు)పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని అధికా రులు తెలిపారు.సత్తుపల్లి మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండలంలో 6 సెంటర్లు కేటాయించారు. సత్తుపల్లి పట్టణంలోని జ్యోతి నిలయం పాఠశాలలో 119 మంది, సత్తుపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు 280 మంది, సత్తుపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు 190 మంది, ప్రైవేట్ విద్యార్థులు 35 మంది,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సత్తుపల్లి నందు 285 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్టీఆర్ నగర్ సత్తుపల్లి నందు 180 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగారం నందు 144 మంది మొత్తం 1233 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు మండల వ్యాప్తంగా రాయబోతున్నారని ఎంఈఓ రాజేశ్వరరావు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.




## ఘనంగా నక్క సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నక్క సందీప్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు శామీర్ పేట్ మండల కేంద్రంలోని ఎన్పీజీ డ్రీమ్ వ్యాలీ లో ఘనంగా జరిగింది, నక్క సందీప్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంమబర్ బీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి లు సందీప్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లాగే అతని కుమారుడు నక్క సందీప్ గౌడ్ కూడా ప్రజా సేవలో ముందుంటారని తెలిపారు. ప్రజా సేవలో ముందుండే ఇలాంటి యువ నాయకులు రాజకీయాలకు ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం నక్క సందీప్ గౌడ్ మాట్లాడుతూ తనపై అభిమానంతో వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తన తండ్రి నక్క ప్రభాకర్ గౌడ్ అడుగు జాడల్లో నడుచుకుంటూ ప్రజా సేవ చేసేందుకు ముందుంటానన్నారు. నక్క సందీప్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, అలియాబాద్, మూడు చింతలపల్లి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, దోసకాయల వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రేగు రాజు, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చీర్ల రమేష్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, బొమ్మ శీను, దుర్గం శ్రీనాథ్ గౌడ్, దుండిగల్ల ప్రసాద్ గౌడ్, భాస్కర్ రెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కేబుల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కమటం వేణుగోపాల్

**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ డిజిటల్ మీడియా కేబుల్ న్యూస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ప్రకటించారు.



వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఏ -1 టీవీ మీడియా ఛానల్ కమటం వేణుగోపాల్ ని రాష్ట్ర కమిటీ అధికారకంగా నియమించి రాష్ట్ర అధ్యక్షుడి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. రెండు సంవత్సరాల కాలం పాటు వేణుగోపాల్ ఈ పదవిలో కొనసాగుతారని తెలంగాణ డిజిటల్ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి ప్రకటించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వేణుగోపాల్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కేబుల్ ఛానల్ వ్యవస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకి అందవలసిన పథకాలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కమటం వేణుగోపాల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యలపై నిరంతరం పోరాడతానని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన వేణుగోపాల్ లో పలువురు జర్నలిస్టులు అభినందించారు.

## నూతన మహిళ సమాఖ్య భవనం మరియు సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**
రామ్ సాగర్ గ్రామంలో వివో (మహిళా సమాఖ్య) బిల్డింగ్ నిర్మాణ పనులు ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షలతో గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులకు సమావేశాలు



నిర్వహించడం కోసం మహిళ సాధికారత కోసం,మహిళలను వారి సొంత కాళ్లపై నిలబడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకలను ప్రవేశపెడుతుందని వారి సౌలభ్యం కోసం సొంత భవనం నిర్మించడానికి నిధులు కేటాయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు ఎస్సీ కాలనీలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తగా వాటర్ ట్యాంక్ పునరుద్ధరణ పనులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏసీరెడ్డి మల్లారెడ్డి, వార్డు నెంబర్లు,వివో అధ్యక్షులు, గ్రామ పెద్దలు,నాయకులు, మహిళలు,గ్రామపంచాయతీ సిబ్బంది,అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెట్కూరి సంపత్ వైద్యానికి దాతల సహాయం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** చేర్యాల పట్టణంలోని పెద్దమ్మ గడ్డ ప్రాంతానికి చెందిన చెక్కూరి సంపత్‌కు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ హార్ట్ ఎటాక్ రావడంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంపత్ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్నారు. ఆ ఇంటికి ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండే కుమారుడు ఇలా కావడంతో కుటుంబం



దీనస్థితిలో ఉందని ఆ కుటుంబీకులు మాకు తెలపడంతో చేర్యాల హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్ ద్వారా దాతల సహాయంతో పంపించిన 6006 రూపాయలు శుక్రవారం సంపత్ కుటుంబానికి చెందిన చిట్కూరి రాజుకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,తదితర దాతలు ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

### ఫర్టిలైజర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల

**వరంగల్, అక్షిత బ్యూరో:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తేనే డీలర్స్ ను ఎక్కువగా నమ్ముతారని, రాష్ట్రా అభివృద్ధిలో డీలర్ పాత్ర కీలకమని తెలంగాణ



రాష్ట్ర ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు.


శివనగర్‌లోని వరంగల్ ఫర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సన్మానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం తీసుకునే నిర్ణయాలకు డీలర్లు కట్టుబడి, తమ వంతు పాత్రను పోషించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామడుగు మనోహర్, కోశాధికారి సిద్ధి నాగరాజు, బొద్ది రెడ్డి,నరసింహారెడ్డి, సత్య నారాయణ రెడ్డి,కేదారి,పాండురంగయ్య, వివిధ జిల్లాల నాయకులు శ్రీనివాస్ లాహోటి,మాడిశెట్టి అశోక్,శేఖర్,రతన్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు స్టేను ధిక్కరించి సెల్లార్ నిర్మాణం...

### మున్సిపల్ అధికారుల మౌనంపై స్థానికుల ఆగ్రహం

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని కోటి రూపాయల బిల్డింగ్ సమీపంలో కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ సెల్లార్ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు బోల్లి రమేష్, గడ్డం కిషన్ ఆరోపించారు. తమ స్వగృహం పక్కనే కత్రాజీ రాజేందర్ అనే వ్యక్తి రెండు నెలల క్రితం గృహ నిర్మాణంతో పాటు సెల్లార్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. అయితే ఈ సెల్లార్



PRESENT
THE HON'BLE SRI JUSTICE CHALLA KODANDA RAM
WRIT PETITION NO: 21334 OF 2019
Between:
...PETITIONER
AND
1. The State of Telangana, rep. by its Prl. Secretary, Municipal Administration Department, Secretariat, Hyderabad.
2. The Commissioner, Municipal Commissioner, Armoor, Nizamabad Dist
3. Kathraji Manjula, W/o Rajendhar R/o Mamidipally Armoor Nizamabad Dist
...RESPONDENTS
IA NO: 1 OF 2019
Counsel for the Petitioner : SRI CHETLUR SREENIVAS



నిర్మాణం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించబడిందని పేర్కొన్నారు.

ఈ విషయమై కోర్టును ఆశ్రయించగా కోర్టు నుంచి స్టే ఆర్డర్ వచ్చినప్పటికీ ఆ ఆదేశాలను పట్టించుకోకుండా మళ్లీ సెల్లార్ పునర్నిర్మాణం చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ జరుగుతున్న ఈ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

గతంలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన శైలజ ఆదేశాల మేరకు అప్పట్లో ఈ సెల్లార్ నిర్మాణాన్ని నిలిపివేసినట్టు తెలిపారు. అయితే ప్రస్తుతం మళ్లీ అదే నిర్మాణాన్ని పునఃప్రారంభించడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ అనుమతి లేకుండా నిర్మించిన సెల్లార్‌ను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అధికారికంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రోహిబిట్ జాబితా నుంచి ఇళ్లు, భూములు తొలగించాలి

### ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొహిబిట్ జాబితాలో చేర్చిన ఇళ్లు, భూములను వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని ఆలేరు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమంలో ఆమె పాల్గొని బాధితులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22ఏ యాక్ట్ 1908, పి ఓ టి యాక్ట్ 1977 ప్రకారం అనేక ఇళ్లు, భూములను ప్రొహిబిట్ జాబితాలో చేర్చడం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తమ స్వంతంగా ఉపయోగిస్తున్న భూములు, ఇళ్లు అకస్మాత్తుగా ప్రొహిబిట్ జాబితాలో చేరడంతో వాటిని అమ్ముకోవడం, కొనుగోలు చేయడం, రిజిస్ట్రేషన్



చేయించుకోవడం వంటి పనులు నిలిచిపోయాయని తెలిపారు. దీని వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, కొందరు బ్యాంకుల నుండి రుణాలు తీసుకోవడానికీ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి అర్హులైన వారి ఇళ్లు, భూములను వెంటనే ప్రొహిబిట్ జాబితా నుంచి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని, అధికార యంత్రాంగం బాధితుల సమస్యలను పరిగణించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలుస్తుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు వారి తరపున పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. 22ఏ చట్టం వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ధర్నా కార్యక్రమం ముగిసిన తర్వాత బాధితుల సమస్యలను వివరించిన వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.






# సరికొత్త డిజైన్లు సరసమైన ధరలు






- నాణ్యతలో మేటి మాకెవ్వరు సాటి
- మంత్రి పొంగులేటి, ప్రముఖ సినీ నటి శ్రీలీల
- ఖమ్మంలో మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ఘన ప్రారంభం

**ఖమ్మం, అక్షిత బ్యూరో:**
సరికొత్త డిజైన్లు..సరసమైన ధరలు. స్వంత హ్యాండ్లూమ్ తో నాణ్యతలో మేటిగా... మాకెవ్వరు సాటిగా వినూత్న డిజైన్లతో వస్త్ర ప్రపంచంలో మాంగళ్య షాపింగ్ మాల్ తనదైన శైలిలో ముద్ర వేసుకొని కస్టమర్ల ఆదరణ చూరగొంటుంది. తొలుత ఒక మాల్ తో అడుగిడి దశాబ్దంన్నర కాలంగా 30 మాల్స్ తో వస్త్ర ప్రపంచంలో మాంగళ్య షాపింగ్ మాల్ కస్టమర్లకు మరింత చేరువైంది. 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో ఖమ్మంలో 30వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభో



త్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవంతో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు.




ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.

రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,

"ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు.

మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు.

"మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు. రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్



మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9–10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది.

ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యాన్ని గాలికి వదిలేసిన పాలకులు

- ఆయుష్ సహా వైద్య రంగాన్ని క్షేత్ర స్థాయిలో కనీసం సమీక్ష నిర్వహించని వైనం
- పార్లమెంట్లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ, ప్రజారోగ్య బాధ్యత రాష్ట్రాలే చూసుకోవాలన్న సంబంధిత కేంద్ర మంత్రి
- కొత్త ప్రైవేట్ ఆసుపత్రులు ప్రారంభించడాలు చూస్తుంటే ప్రభుత్వ పెద్దల డొల్లతనం తెలుస్తోంది



**వరంగల్, అక్షిత బ్యూరో:**
రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యం రోజురోజుకు క్షీణిస్తుంది ముఖ్యంగా తెలంగాణ రెండవ రాజధానిగా చెప్పుకునే వరంగల్ నగరంలో ఉన్నటువంటి వరంగల్ గాంధీ దావకాన వరంగల్ ఆయుర్వేదిక్ దావకాన గత రెండు సంవత్సరాల నుంచి దయనీయ పరిస్థితుల్లో వైద్య సేవలు కొనసాగిస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉండే ప్రజారోగ్యం చూడాల్సిన బాధ్యతను మంత్రులు ఎమ్మెల్యేలు పూర్తిస్థాయిలో వాటిని పట్టించుకునే పరిస్థితులు కనిపించడం లేదు. వరంగల్ ఆయుర్వేద దావాఖానలో గత రెండు సంవత్సరాలుగా ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న రోగులకు పూర్తిస్థాయిలో మందులు అందించడం లేదు శస్త్ర చికిత్సల విషయం పక్కన పెడితే కనీసం వైద్యులు సూచించే మందుల్లో నాలుగు ఐదు రాస్తే ఒకటి కూడా ఉండడం లేదు ఈ విషయమై అనేకమార్లు అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక దవాఖాన సూపరింటెండెంట్ ను వివరణ కోరగా రెండు సంవత్సరాల నుంచి ఒకటే జవాబు ఇస్తున్నారు. మేము ఇండెంట్ పెడుతున్నాము మందులు సప్లై జరగడం, సిబ్బందిని నియమించడం లేదు వచ్చిన రోగులకు సమాధానం చెప్పలేక ఇబ్బంది పడుతున్నట్లు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపారు.

శుక్రవారం లోక్సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆయుష్ ద్వారా సరఫరా చేస్తున్న మందులు నాణ్యత ప్రమాణాలతో పాటు వాటి వివరాలు తెలియజేయవలసిందిగా కేంద్రం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు. దీనికి సమాధానం గా కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ జవాబు ఇస్తూ రాష్ట్ర పరిధిలో ఔషధాలను సరఫరా చేయవలసిన బాధ్యత ప్రజారోగ్యం చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదని కేంద్రం వీటిపై ఎప్పటికప్పుడు యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహిస్తున్నదని ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జవాబులు ఇచ్చారు.

### మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీ లు ఉన్నతాధికారులు వైద్య సేవల తనిఖీలు శూన్యం

జిల్లాలో ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నత అధికారులు వారి సేవలో భాగంగా చేయవలసిన తనిఖీలు సమీక్షలు నిర్వహించకపోవడం వలన ఈ రకమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తప్పులన్నీ అవతలి వారి మీద నెట్టి తామేమీ బాధ్యులము కామన్నట్లు ప్రభుత్వ పెద్దలు వివరించడం సరైన పద్ధతి కాదని ప్రజలు అనుకుంటున్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలోని అన్ని దవాఖానాలో తెలంగాణ రాష్ట్ర రెండవ రాజధానిగా చెప్పుకునే వరంగల్ జిల్లాలో సైతం మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇతరులను ప్రశ్నించడంతోపాటు తమ పరిధిలో ఉన్నటువంటి ప్రజారోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యతను తీసుకొని క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతున్నాయి వాటిని సరి చేసేందుకు ఎటువంటి సమీక్షలు నిర్వహించాలో పూర్తిస్థాయి బాధ్యత తీసుకొని వాటిని సక్రమమైన రీతిలో కొనసాగించేలా రోగులకు సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. కొత్త ఆసుపత్రుల నిర్మాణం వాటి ప్రారంభాలు వాటి నియమకాలు దేవుడెరుగు ఉన్న దవాఖానాల్లో ప్రభుత్వ వైద్యం వైద్యుల నియామకాలు మందుల సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్రంలో వరంగల్ జిల్లాతో సహా కొత్త ప్రైవేట్ ఆస్పత్రులు ప్రారంభించడాలు చూస్తుంటే వారి నిబద్ధత వారి డొల్లతనం ప్రజలకు తెలియగానే తెలుస్తుందనీ ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని పేద రోగులు కోరుతున్నారు.



# మత్స్యశాఖ మంత్రి వాకటి శ్రీహరికి వినతి పత్రం

- మత్స్యకారులకు 5000 కోట్లు బడ్జెట్ కేటాయించాలి
- తెలంగాణ మత్స్యకారులు మచ్చ కార్మిక సంఘం వినతి పత్రం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**
ఈ సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్స్ కోటర్స్ లో మంత్రిని కలిసి వినతిపత్రం అనంతరం తెలంగాణ మత్స్యకారులు మచ్చ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రమాదంలో మరణించిన మత్స్యకారులకు 1000 మంది సుమారుగా ఉన్నారు వీరికి వారి కుటుంబాలను ఆదుకోవాలి. ప్రధానంగా రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పూర్తిస్థాయిలో ఇవ్వలేని ఇవ్వలేనటువంటి పరిస్థితి ఉన్నది.ఇవ్వని సొసైటీ లన్నింటికీ సొసైటీ అకౌంట్లో నగదును జమ చేయాలి. మత్స్యకారుడు చనిపోతే సాధారణమైన ప్రమాదమైన 20 లక్షలు ఎక్స్రేషియా ప్రభుత్వమే ఇవ్వాలి మత్స్యకారులకు 5000 కోట్లు బడ్జెట్లో కేటాయించి వారికే ఖర్చు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తేలు ఇస్తారీ పాల్గొన్నారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అన్ని అమలయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని వారు హామీ ఇచ్చారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073